http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 19 జూన్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad


**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల మోత



- ఖర్చు ఎంతైనా పర్లేదు? తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ఆరాటపడుతున్నారు.
- కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు.
- ఇక ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల సంగతి చూస్తే నిర్ణయించిన ఫీజు కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ తీసుకునే పరిస్థితి ఉండదు
- తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు
- ప్రతి ఏడాది కూడా ఫీజులు పెంచుతూ రకరకాల కారణాలు చెబుతున్నారు.

హైదరాబాద్

ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. ఖర్చు ఎంతైనా పర్లేదు? తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ఆరాటపడుతున్నారు. ఎన్ని కష్టాలు భరించైనా సరే యాజమాన్యాలు నిర్ణయించిన ఫీజులను చెల్లిస్తున్నారు. ఇక ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల సంగతి చూస్తే నిర్ణయించిన ఫీజు కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ తీసుకునే పరిస్థితి ఉండదు. తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రతి ఏడాది కూడా ఫీజులు పెంచుతూ రకరకాల కారణాలు చెబుతున్నారు. ఫీజులు మాత్రమే కాకుండా పుస్తకాలతో పాటు స్టేషనరీ అంటూ మరో రూపంలో కూడా దండుకునే పనిలో



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- కేసీఆర్ చేతిలో మోసపోయిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది
- రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తానని హామీ

## ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యం

- గోదావరి – బనకచర్లకు ఆనాడే అంకురార్పణ జరిగింది
- 2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించుకున్నారు..
- రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు రాశారు
- రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదు



హైదరాబాద్

2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించుకున్నారు.. గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుకు ఆనాడే అంకురార్పణ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు నమస్తే తెలంగాణలో రాశారు అని సీఎం తెలిపారు. రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. బనకచర్ల వ్యవహారంపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై విపక్షాలతో చర్చించినట్లు చెప్పారు. తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్నారు. "21-9-2016న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. ఏటా 3వేల టీఎంసీల నీరు వృథాగా గోదావరి నీరు సముద్రంలో కలుస్తోందని అపెక్స్ - మిగతా3లో



## ఆర్థిక వ్యవస్థకు విఘాతం

- దొంగనోట్ల నిందితుడికి బెయిల్ నిరాకరణ
- నకిలీ కరెన్సీ నోట్ల ముద్రణ ఆర్థిక వ్యవస్థకు విఘాతం కలిగిస్తుంది
- రూ.8 లక్షల నకిలీ డబ్బుతో నిందితుడిని పోలీసుల అదుపులోకి




## ఇకపై హిందీ తప్పనిసరి కాదు

- ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు హిందీని మూడవ భాషగా తప్పనిసరిగా బోధించడాన్ని రద్దు
- ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ నూతన నోటిఫికేషన్ జారీ
- మహారాష్ట్ర పాఠశాలల్లో త్రిభాషా

## 'రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో'?



- బనక చర్ల ప్రాజెక్ట్ అపాలంటే ఢిల్లోలో ఉద్యమాలు చేయాలి
- ఇక్కడ ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ఒరిగేదేమీ లేదు
- డిల్లీకి వెళ్ళే సీఎంలలో రేవంత్ గిన్నిస్ బుక్ రికార్డు.

హైదరాబాద్

రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో? రేవంత్ నల్లమల టైగర్ కాదు..పేపర్ టైగర్ రేవంత్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు. బుధవారం (జూన్18) ఎమ్మెల్సీ కవిత ప్రస్తుత రాష్ట్ర రాజకీయాలపై మీడియాతో మాట్లాడారు. 'కేంద్ర బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరుతూ తెలంగాణ జాగృతి తరుపున జులై 16,17,18న రైల్వే రోకోలు నిర్వహిస్తాం. రైల్వే వ్యవస్థను స్తంబింపజేస్తాం. బనక చర్ల ప్రాజెక్ట్ అపాలంటే ఢిల్లోలో ఉద్యమాలు చేయా



## మీ ప్రమేయం లేదు.. ఇక మీదట ఉండబోదు కూడా!

- పహల్గాం, ఆపరేషన్ సిందూర్ పరిణామాల సమయంలో భారత్-అమెరికా మధ్య ఏ స్థాయిలోనూ వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరగలేదు
- భారత్-పాకిస్తాన్ మధ్య అమెరికా మధ్యవర్తిత్వానికి అంశంపైనా చర్చలు కూడా జరగలేదు
- కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి భారత్‌పాక్ మధ్య మిలిటరీ స్థాయి చర్చలు జరిగాయి.



## ఇరాన్‌లోని 1100 లక్ష్యాలను ధ్వంసం చేశాం

- ఇజ్రాయెల్ బలగాల ప్రకటన
- అణు ముప్పును తాము ఒక వ్యూహం ప్రకారం అణచివేస్తున్నాం
- 'మేం ఒక పద్ధతి ప్రకారం ఇరాన్‌లోని అణుముప్పును నాశనం చేస్తున్నాం
- మా దాడులు వారి నష్టాన్ని గణనీయంగా పెంచుతున్నాయి

# మీ ప్రమేయం లేదు.. ఇక మీదట ఉండబోదు కూడా!



**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ షాకిచ్చారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ యుద్ధాన్ని తానే అడ్డుకున్నానని ట్రంప్ ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ ఇరు దేశాల ఉద్రిక్తతలు చల్లారడంలో ఎవరి ప్రమేయం లేదని.. ఇక మీదట కూడా ఉండబోదని ట్రంప్‌నకు ప్రధాని మోదీ స్పష్టం చేశారు. జీ-7 సదస్సు వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత ప్రధాని మోదీ భేటీ జరగాల్సి ఉంది. అయితే పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో తన పర్యటనను కుదించుకుని ట్రంప్ వెళ్లిపోయారు. ఈ తరుణంలో ఇరు దేశాల అధినేతలు ఫోన్ ద్వారా అరగంట మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి.. దానికి ప్రతిగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వివరాలను మోదీ ట్రంప్‌కు వివరించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంలోనే..

మోదీ ట్రంప్‌తో మాట్లాడుతూ.. పహల్గాం, ఆపరేషన్ సిందూర్ పరిణామాల సమయంలో భారత్-అమెరికా మధ్య ఏ స్థాయిలోనూ వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరగలేదు. భారత్-పాకిస్తాన్ మధ్య అమెరికా మధ్యవర్తిత్వానికి అంశంపైనా చర్చలు కూడా జరగలేదు. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి భారత్‌పాక్ మధ్య మిలిటరీ స్థాయి చర్చలు జరిగాయి. పాక్ అభ్యర్థన మేరకే 'ఆపరేషన్ సిందూర్'ను నిలిపివేశాం. ఇప్పుడు, ఎప్పుడూ.. భారత్ ఇతరుల మధ్యవర్తిత్వాన్ని అంగీకరించబోదనే విషయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు మోదీ స్పష్టంగా చెప్పారు. ఈ విషయంపై భారత్‌లో పూర్తి రాజకీయ ఏకాభిప్రాయం ఉందని అన్నారాయన. దీనికి ట్రంప్ ఉగ్రవాదంపై భారత్ జరిపే పోరునకు అమెరికా మద్ధతు ఉంటుందని తెలిపారు. ట్రంప్-మోదీ మధ్య ఫోన్ కాల్ సంభాషణ సారాంశాన్ని కేంద్ర విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వివరించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఫోన్ కాల్ ద్వారా ట్రంప్ మోదీకి సంతాపం తెలియజేశారని, ఆ తర్వాత ఇద్దరూ మాట్లాడుకోవడం ఇదేనని మిస్రీ తెలిపారు. అయితే కెనడా పర్యటన ముగిచుకుని వెళ్లే క్రమంలో అమెరికాకు రావాలంటూ ట్రంప్ మోదీని ఆహ్వానించగా.. షెడ్యూల్ ప్రకారం తాను రాలేనని మోదీ తెలిపినట్లు సమాచారం. భారత్‌లో జరిగే క్వాడ్ తదుపరి సమావేశం కోసం ట్రంప్‌ను మోదీ ఆహ్వానించారు. దీన్ని అంగీకరించిన అమెరికా అధ్యక్షుడు.. భారత్‌లో పర్యటించేందుకు ఉత్సుకతతో ఉన్నానని తెలిపారు ఇదిలా ఉంటే.. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని తానే ఆపినట్లు ట్రంప్ ప్రకటించుకోవడం భారత రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ ప్రకటనపై స్పష్ట త ఇవ్వాలని ప్రతిపక్షాలు సైతం డిమాండ్ చేశాయి కూడా.

# ప్రమాదానికి మూడు నెలల క్రితమే కొత్త ఇంజిన్.. రూ.4 వేల కోట్లకుపైగా బీమా..!



అహ్మదాబాద్‌లో గతవారం జరిగిన ఘోర విమాన ప్రమాద దర్యాప్తులో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా ఫ్లైట్ ఏఐ 171 కుడివైపున ఉన్న ఇంజిన్‌ను మూడు నెలల క్రితమే ఓవర్ హాలింగ్ సమయంలో అమర్చినట్లు అధికారులు గుర్తించారు. . సుమారు 12 సంవత్సరాలుగా వినియోగంలో ఉన్న ఈ బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానానికి చివరిసారిగా జూన్ 2023లో నిర్వహణ పనులు చేపట్టారు. తదుపరి షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 2025లో నిర్వహించాల్సి ఉంది. ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన బీమా వివరాలు చర్చనీయాంశంగా మారాయి. ఈ ప్రమాదం కారణంగా దేశ చరిత్రలోనే అతిపెద్ద విమాన బీమా క్లెయిమ్ నమోదయ్యే అవకాశం ఉందని అంచనా. ప్రమాదానికి గురైన ఈ బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానానికి సంబంధించి ఎయిర్ ఇండియా సంస్థ బీమా కవరేజీని ఇంజిన్ మార్పిడికి ముందే రూ.750 కోట్ల నుంచి రూ.850 కోట్లకు పెంచింది. ఈ ప్రమాదానికి సంబంధించి ప్రభుత్వ రంగ నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ దిగ్గజం జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (జీఐసీ) మొత్తం క్లెయిమ్‌లు సుమారు 475 మిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. భారత కరెన్సీ ప్రకారం రూ.4,000 కోట్లకుపైమాటే. ఈ మొత్తంలో విమానం నష్టానికి గానూ 125 మిలియన్ డాలర్లు కాగా, ప్రయాణికుల కుటుంబాలకు చెల్లించాల్సిన పరిహారం, థర్డ్ పార్టీ నష్టాలు, ఇతర వ్యక్తులకు జరిగిన నష్టాలు, ట్రావెల్ పాలసీల కింద మరో 350 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది.

## ఇరాన్‌లోని 1100 లక్ష్యాలను ధ్వంసం చేశాం..



ఇరాన్ దేశం నుంచి అణు ముప్పును తాము ఒక వ్యూహం ప్రకారం అణచివేస్తున్నామని ఇజ్రాయెల్ సాయుధ దళాలు తెలిపాయి. ఇప్పటికే తమ ఎయిర్‌ఫోర్స్ ఇరాన్‌లోని 1,100 లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ప్రతినిధి, బ్రిగేడియర్ జనరల్ ఎఫీ డెఫ్రిన్ వెల్లడించారు. 'మేం ఒక పద్ధతి ప్రకారం ఇరాన్‌లోని అణుముప్పును నాశనం చేస్తున్నాం. మా దాడులు వారి నష్టాన్ని గణనీయంగా పెంచుతున్నాయి. ఫలితంగా వారి బాలిస్టిక్ క్షిపణులు, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు దెబ్బతింటున్నాయి' అని డెఫ్రిన్ పేర్కొన్నారు. దాడులకు సంబంధించిన వీడియోలను కూడా ఇజ్రాయెల్ దళాలు షేర్ చేశాయి. కాగా ఇజ్రాయెల్ వాయుసేనకు చెందిన విమానాలు గత శుక్రవారం నుంచి ఇరాన్‌పై దాడులు చేస్తున్నాయి. పశ్చిమ ఇరాన్, టెహ్రాన్ గగనతలంపై తాము పూర్తిగా పట్టు సాధించినట్లు చెబుతున్నాయి. ఇప్పటివరకు 70 ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ బ్యాటరీలను ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ చెబుతోంది. ఇదిలావుంటే ఇజ్రాయెల్‌కు చెందిన ఓ భారీ డ్రోన్‌ను కూల్చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ కూడా ధ్రువీకరించింది. తమ మానవరహిత విమానాన్ని ఇరాన్ ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణిని వాడి ధ్వంసం చేసిందని పేర్కొంది.

# లొంగిపోయే ప్రసక్తే లేదు

## - ఇరాన్ సుప్రీం లీడర్



**ఇంటర్నెట్ డెస్క్:** తమపై దాడి చేసి ఇజ్రాయెల్ భారీ తప్పిదం చేసిందని, అందుకు శిక్ష తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడుల వేళ వీడియో సందేశం విడుదల చేసిన ఆయన.. ఇరాన్ లొంగిపోదనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ట్రంప్ హెచ్చరికలను ఉద్దేశిస్తూ.. అటువంటి బెదిరింపులకు భయపడమనే విషయం ఇరాన్ చరిత్ర తెలిసిన వారికి అర్థమవుతుందన్నారు. అంతేకాదు అమెరికా సైన్యం జోక్యం చేసుకుంటే కోలుకోలేని నష్టం ఉంటుందన్న విషయం అమెరికన్లు తెలుసుకోవాలన్నారు.

విస్తృత యుద్ధమే..!

ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న పోరులో అమెరికా జోక్యం చేసుకుంటే అది పశ్చిమాసియాలో విస్తృత యుద్ధానికి దారితీస్తుందని ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి కూడా హెచ్చరించారు. ఘర్షణల నేపథ్యంలో తొలిసారి స్పందించిన ఆయన.. తమపై దాడులకు దీటుగా స్పందిస్తామన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్‌ను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని.. ఆయన సురక్షితంగా ఉన్నారని చెప్పారు. అయితే, ప్రస్తుతానికి ఆయన్ను చంపాలనుకోవడం లేదన్నారు. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని, లేదంటే పరిస్థితులు తీవ్రంగా మారుతాయని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో ఖమేనీ ఈ విధంగా స్పందించారు.

**యూఎస్ సైన్యం జోక్యం చేసుకుంటే కోలుకోలేని నష్టం.. అమెరికాకు ఇరాన్ సుప్రీం లీడర్ వార్నింగ్**

ఇజ్రాయెల్-ఇరాన్ ఘర్షణ తీవ్రరూపం దాలుస్తున్న దృష్ట్యా ఇరాన్ సుప్రీం నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ బేషరతుగా లొంగిపోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించిన విషయం తెలిసిందే. ట్రంప్ వ్యాఖ్యలపై ఖమేనీ తాజాగా స్పందించారు. లొంగిపోయే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. అంతేకాదు అమెరికా సైనిక జోక్యం వల్ల కోలుకోలేని నష్టం జరుగుతుందని హెచ్చరించారు. ఈ మేరకు ఖమేనీ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. 'ఇరాన్ దేశ చరిత్ర తెలిసిన తెలివైన వ్యక్తులు ఈ దేశంతో ఎప్పుడూ బెదిరింపు ధోరణితో మాట్లాడరు. ఎందుకంటే ఇరాన్ దేశం ఎన్నటికీ లొంగిపోదు. అమెరికా సైనిక జోక్యం చేసుకుంటే.. నిస్సందేహంగా కోలుకోలేని నష్టం ఉంటుందన్న విషయాన్ని అమెరికన్లు తెలుసుకోవాలి' అని సుప్రీం లీడర్ హెచ్చరించారు.

**ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తెలుసు..**

ఇరాన్ సుప్రీం నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసునని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం వెల్లడించారు. అయితే ఖమేనీ చావును ప్రస్తుతానికి తాము కోరుకోవడం లేదని ఆయన తెలిపారు. ఇజ్రాయెల్-ఇరాన్ ఘర్షణ తీవ్రరూపం దాలుస్తున్న దృష్ట్యా బేషరతుగా లొంగిపోవాలని సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కేవలం కాల్పుల విరమణను మాత్రమే తాను కోరుకోవడం లేదని, అంతకన్నా మెరుగైన పరిష్కారాన్నే తాను కోరుకుంటున్నానని ట్రంప్ ప్రకటించారు. జీ7 సదస్సును అర్ధాంతరంగా ముగించుకుని సోమవారం రాత్రి కెనడా నుంచి

## ఆర్థిక వ్యవస్థకు విఘాతం



**ఢిల్లీ:** నకిలీ కరెన్సీ నోట్ల రాకెట్‌లో అరెస్టైన విదేశీయుడికి సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అతడు పాల్పడిన చర్యలను ఆర్థిక వ్యవస్థకు విఘాతంగా పేర్కొంది. ఇలాంటి వ్యక్తికి బెయిల్ మంజూరు చేయడం మంచిది కాదని వ్యాఖ్యానించింది. బల్గేరియాకు చెందిన రుస్లన్ పెట్రోవ్ మెతోదివ్ మనదేశంలో నకిలీ కరెన్సీ నోట్లను ముద్రించేవాడు. ఈ రాకెట్ వెలుగులోకి రావడంతో 2023లో ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి రూ.8 లక్షల విలువ గల రూ.500 నకిలీ నోట్లు, వాటిని తయారు చేసే పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేయగా.. కోర్టు తిరస్కరించింది. దీంతో రుస్లన్ పెట్రోవ్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దీనిపై తాజాగా న్యాయస్థానం విచారణ చేపట్టింది.

**కిడ్నాప్ కేసులో ఏడీజీపీ అరెస్టు.. సుప్రీంకోర్టు సీరియస్**

"ఇలాంటి చర్యలు ఆర్థిక వ్యవస్థకు విఘాతం కలిగిస్తాయి అనడంలో అతిశయోక్తి లేదు. రూ.8 లక్షల నకిలీ డబ్బుతో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యక్తిపై నేరారోపణలు చాలా బలంగా ఉన్నాయి. నేరం రుజువై దోషిగా తేలితే దీర్ఘకాలిక శిక్ష విధించే అవకాశం ఉంది. ఇలాంటి నేరానికి పాల్పడిన వ్యక్తికి బెయిల్ మంజూరు చేస్తే.. అతడు పరారయ్యే అవకాశం లేకపోలేదు. అతడి అభ్యర్థనను మన్నించడం ఆమోదయోగ్యం కాదు" అని సుప్రీం కోర్టు పేర్కొంది.

## 'ఇకపై హిందీ తప్పనిసరి కాదు'




**ముంబై:** మహారాష్ట్ర పాఠశాలల్లో హిందీని తప్పనిసరి బోధన నుంచి ఉపసంహరించారు. మరాఠీ, ఇంగ్లీష్ తర్వాత మూడవ భాషగా హిందీని పరిగణిస్తూ, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు హిందీని మూడవ భాషగా తప్పనిసరిగా బోధించడాన్ని రద్దు చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ నూతన నోటిఫికేషన్ జారీ చేసింది. ఒక తరగతిలో 20కి మించిన విద్యార్థులు హిందీకి బదులుగా మరొక భాష నేర్చుకోవాలనుకుంటే, సంబంధిత ఉపాధ్యాయుణ్ణి అందుబాటులో ఉంచనున్నారు. రాష్ట్ర పాఠశాల విద్యా ప్రణాళిక- 2024 ప్రకారం మరాఠీ, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఒకటి నుండి ఐదు తరగతులకు హిందీ ఇకపై మూడవ భాషగా ఉంటుంది. అయితే ఈ విద్యార్థులు హిందీకి బదులుగా ఇతర భారతీయ భాషలలో ఒకదాన్ని మూడవ భాషగా నేర్చుకోవాలనుకుంటే వారికి అందుకు అనుమతి కల్పిస్తారు. మహారాష్ట్ర పాఠశాలల్లో త్రిభాషా సూత్రం అమలు చేస్తున్నారు. అన్ని పాఠశాలల్లోనూ మరాఠీ భాషను తప్పనిసరి చేశారు.

## 11 ఏళ్ల నాటి కేసులో..

## ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు జైలు శిక్ష

**జైపూర్:** సుమారు 11 ఏళ్ల నాటి కేసులో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సహా 9 మంది దోషులకు కోర్టు ఏడాది జైలు శిక్ష విధించింది. అయితే వారందరికీ బెయిల్ మంజూరు చేసింది. ఈ తీర్పును హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు నెల గడువు ఇచ్చింది. 2014 ఆగస్టు 13న జైపూర్‌లోని రాజస్థాన్ యూనివర్సిటీ ప్రధాన ద్వారం బయట జేఎల్ఎన్ మార్గాన్ని సుమారు 20 నిమిషాలపాటు నిరసనకారులు దిగ్బంధించారు. ఈ నిరసన సందర్భంగా చట్టవిరుద్ధంగా సమావేశమై ప్రజా రహదారిని అడ్డుకున్నందుకు పోలీసులు కేసు నమోదు చేశారు. 2016 ఆగస్ట్ 11న ఛార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. కాగా, ఈ కేసుపై 11 ఏళ్లుగా కోర్టులో విచారణ కొనసాగింది. జైపూర్ జిల్లా కోర్టు బుధవారం తీర్పు ఇచ్చింది. ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సహా తొమ్మిది మంది వ్యక్తులను దోషులుగా నిర్ధారించింది. ఒక్కొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించింది. వారందరికీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ తీర్పు, శిక్ష నిలిపివేతపై హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు నెల సమయం ఇచ్చింది. మరోవైపు జైలు శిక్ష పడిన 9 మందిలో లడ్నన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ముఖేష్ భాకర్, షాపురాకు కాంగ్రెస్ ఎమ్మెల్యే మనీష్ యాదవ్, జోత్వారా అసెంబ్లీ స్థానానికి చెందిన మాజీ కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ చౌదరి ఉన్నారు. అయితే దోషిగా నిర్ధారించిన ఇద్దరు కాంగ్రెస్ నేతల అసెంబ్లీ సభ్యత్వంపై ఎలాంటి ప్రభావం ఉండదు. ప్రస్తుత చట్టం ప్రకారం జైలు శిక్ష రెండేళ్లకు మించితేనే ఎంపీ, ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దవుతుంది.

## ట్రంప్- మోదీ సంభాషణ..కాంగ్రెస్ అబద్ధాలు బట్టబయలు: భాజపా

**ఢిల్లీ:** భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటనను కాంగ్రెస్ తప్పుబట్టిన విషయం తెలిసిందే. ట్రంప్ ప్రకటనపై స్పష్టతనివ్వాలని అటు ప్రతిపక్షాలు ఎన్నిసార్లు డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయంపై తొలిసారి స్పందిస్తూ.. భారత్-పాక్ మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయం లేదని ట్రంప్‌నకు తేల్చిచెప్పారు. ప్రధాని ప్రకటనతో ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలు పటాపంచలయ్యాయని భాజపా నేత అమిత్ మాలవీయ పేర్కొన్నారు. ఒప్పందం విషయంలో మూడో వ్యక్తి మధ్యవర్తిత్వం అవసరం లేదని మోదీ చెప్పిన మాటలను కాంగ్రెస్, దాని మద్దతుదారులు జీర్ణించుకోలేకపోతున్నారని అమిత్ మాలవీయ అన్నారు. ఇంతచేసినప్పటికీ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుబడితే..వారు పాక్ జట్టులో భాగమని స్పష్టమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో బలహీనమైన మూడో ప్రపంచ దేశంగా మిగిలిపోయిన భారత్.. ప్రధాని మోదీ పాలనలో వేగంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ కట్టుకథలు చెప్పేటప్పుడు భారత్, ఇక్కడి విదేశాంగ విధానంపై అసత్య ఆరోపణలను ఆపాలని మాలవీయ హితవు పలికారు. భారత్-పాక్ మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయం లేదని ప్రధాని మోదీ తేల్చిచెప్పారని కేంద్ర విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని అగ్రరాజ్య అధ్యక్షుడికి స్పష్టంగా చెప్పినట్లు తెలిపారు. ప్రధాని ప్రకటనపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ స్పందిస్తూ ..విదేశీ పర్యటనలు ముగించుకొని భారత్‌కు వచ్చిన వెంటనే ప్రధాని అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ చేపట్టిన చర్యలు, నేడు ట్రంప్‌తో జరిగిన టెలిఫోన్ చర్చల్లో ఏమి జరిగిందనే విషయాలను ఇక్కడి ప్రతిపక్ష నేతలకు వివరించాలని అన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం కాల్పుల విరమణ ఒప్పందంపై తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించింది. కాల్పుల విరమణ నిర్ణయం తీసుకోవడానికి భారత్‌కు పాక్ నుంచి ఏమి ప్రయోజనం వచ్చిందని ప్రశ్నించారు. కాల్పుల ఒప్పందంపై పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల మోత..

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. బిల్డింగ్ నిర్వహణ నుంచి టీచర్ల జీతాల వరకు ఏ విషయం తీసుకున్నా లోపాల పుట్ట బయటపడే పరిస్థితులు ఉన్నాయి. హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని చాలా పట్టణాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు ఇరుకైన భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. 90 శాతం స్కూళ్ల పరిస్థితి ఇలాగే ఉంది. ఇరుకైన గదుల్లోనే తరగతులు జరుగుతున్నాయి. అందులోనూ సెక్షన్ వారీగా విభజిస్తూ? భవనమంతా పిల్లలతో కిక్కిరిసిపోయి ఉంటున్నాయి. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం. వాటితోనే మానసికోల్లాసం కలుగుతుందని, దేహధారుఢ్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నప్పటికీ పెడచెవిన పెట్టేస్తున్నారు. ఎక్కువ సమయం స్కూల్ లోనే గడిపేస్తూ? పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఎంతసేపు చదువే ముఖ్యం అన్నట్లు పాఠశాలలు వ్యవహరిస్తున్న తీరు ఉంటోంది. క్రీడా వసతులు లేక పలు రకాల ఆటలపై మక్కువ ఉండే విద్యార్థులు కూడా వెనకడుగు వేసే పరిస్థితులు ఉంటున్నాయి. ఓవైపు యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో విఫలమవుతున్నాయి. ఐదో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు కొన్ని రకాల ప్రయోగాత్మక (సైన్స్) పాఠాలు ఉంటాయి. వీటికి థియరీ క్లాసులు మాత్రమే చెబితే సరిపోదు. తప్పనిసరిగా ల్యాబ్ పాఠాలు ఉండాలి. అందులో మెరుగైన బోధన పరికరాలు ఉండేలా చూసుకోవాలి. దీనికంటూ ఓ ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. కానీ చాలా ప్రైవేటు బడుల్లో ఇలాంటి వాటికి చోటు ఉండటం లేదు. ఈ విషయంలో ప్రభుత్వ బడులు ముందంజలో ఉంటున్నాయి. ప్రతి బడిలోనూ గ్రంథాలయం ఉండాలి. చాలా బడుల్లో నామమాత్రంగా సింగిల్ రూమ్ లోనే ఏర్పాటు చేస్తూ? లెక్కలు చూపించుకుంటున్నారు. కొన్నింటిలో వాటి జాడే ఉండటం లేదు. ప్రైవేటు బడుల్లో అతిపెద్ద సమస్య శుభ్రమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవటం! వందలాది మంది విద్యార్థులు ఒకే భవనంలో ఉంటున్నప్పటికీ వారి సంఖ్యకు అనుగుణంగా వీటి నిర్మాణాలు ఉండటం లేదు. ఫ్లోర్ల వారీగా ఏర్పాటు చేస్తున్నప్పటికీ ఇవి ఏ మాత్రం సరిపోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బాలికలు చాలా సమస్యలను ఫేస్ చేస్తున్నారుచాలా ప్రైవేటు పాఠశాలలకు శాశ్వత భవనాలు ఉండటం లేదు. అద్దెకు భవనాలు తీసుకుంటూ నడిపిస్తున్నారు. గాలి, వెలుతురు కూడా సరిగా లేని బడులు చాలాచోట్ల దర్శనమిస్తున్నాయి. కొన్ని బడులకు ఫైర్ సెఫ్టీ సర్టిఫికెట్ లు కూడా ఉండటం లేదు. ప్రైవేట్/ కార్పొరేట్ బడుల్లో భారీగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా డొనేషన్ పేరుతో రాబడుతున్నారు. దీనికి సంబంధించి ఏ ఒక్క కాగితం కూడా ఉండదు. కేవలం స్కూల్ ఫీజుకు మాత్రం రశీదులు ఇస్తున్నారు. చట్ట ప్రకారం? డొనేషన్ లు తీసుకోవటం నిషేధం. కానీ దాదాపు అన్ని ప్రైవేటు బడులు? డొనేషన్ల పేరుతో కోట్ల రూపాయలను వెనక్కి వేసుకుంటున్నాయి. ఓవైపు డొనేషన్లు.. మరోవైపు ఫీజులు వసూలు చేసుకుంటూనే అందులో పని చేసే టీచర్లకు మాత్రం అంతంతే అన్నట్లు జీతాలను చెల్లిస్తున్నారు. బీఈడీ, పీజీలు చేసి నైపుణ్యం ఉన్న టీచర్లకు కూడా తక్కువ జీతాలే ఇస్తున్నారు. కొన్ని ప్రీ ప్రైమరీ స్కూళ్లలో 5 నుంచి 15 వేల జీతంతోనే పలువురు టీచర్లు పని చేస్తున్నారు. ప్రైమరీ, హై స్కూల్ కు భోదించే టీచర్లకు రూ. 15 నుంచి రూ. 30 వేల లోపే చెల్లిస్తున్నారు. కొన్ని కార్పొరేట్ స్కూళ్లలో పని చేసే టీచర్లకు మాత్రం? రూ. 30 వేలకు జీతం ఇస్తున్న పరిస్థితులు ఉన్నాయి. చాలా బడుల యాజమాన్యాలు సకాలంలోనే విద్యార్థులు నుంచి ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ టీచర్లకు మాత్రం సకాలంలో ఇవ్వటం లేదు. నెల పూర్తి అయిన వారం నుంచి పది రోజులలోపు చెల్లిస్తున్నారు. ప్రైవేటు బడుల్లో పని చేసే చాలా మంది టీచర్లకు పీఎఫ్, ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కూడా ఉండటం లేదు. కనీసం వీరి సమస్యల గురించి మాట్లాడే పరిస్థితి కనిపించటం లేదు. ఇక వేసవి సెలవులు వస్తే పూర్తిగా జీతాలు ఉండవు. ఈ టైంలో టీచర్ల చెప్పలేనన్నీ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తల్లిదండ్రులను ఆకర్షించేందుకు రకరకాల పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. మెయిన్ బ్రాంచ్ ఒక చోట ఉంటే? ఆ క్యాంపస్ కు అనుగుణంగా మరికొన్ని బడులు ఉంటున్నాయి. వీటిని ఒలంపియాడ్, టెక్నో, డిజిటల్, ఇంటర్నేషనల్, ఫౌండేషన్ వంటి రకరకాల పేర్లతో నడిపిస్తున్నారు. ఒక్కో క్యాంపస్ లో ఒక్కో విధంగా ఫీజులను వసూలు చేస్తున్నారు. చట్టప్రకారం? ఇలాంటి తోక పేర్లతో పాఠశాలలను నిర్వహించవద్దని ప్రభుత్వం పలుమార్లు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ తమను ఆపేది ఎవరన్నట్టు? పలు ప్రైవేటు బడుల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ముందుకెళ్తున్నాయి. పేరేంట్స్ కమిటీలు పేరుకే అన్న చందంగా మిగిలిపోతున్నాయి. ప్రైవేటు బడుల నిర్వహణ విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఆశించిన మేర అమలు కావటం లేదు. ఫీజుల నియంత్రణ నుంచి బడుల్లో మౌలిక వసతులు, టీచర్ల నియాకం వరకు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభం దశలోనే తనిఖీలు కాకుండా? నిరంతరం జరిపేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రైవేటు బడులపై నిఘా వ్యవస్థ ఉండాలని? యథేచ్ఛగా ఫీజులు వసూలు చేసే బడులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రైవేటు బడుల్లో మౌలిక వసతుల కల్పనపై హిందుస్థాన్ టైమ్స్ తెలుగుతో ఉస్మానియా వర్శిటీ విద్యార్థి సంఘ నాయకుడు చటారి దశరథ్ మాట్లాడారు. ప్రైవేటు బడులు ఇష్టారాజ్యాంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. డొనేషన్లపై నిషేధం ఉన్నప్పటికీ. భారీ స్థాయిలో తీసుకుంటున్నారని చెప్పారు. ప్రైవేటు బడుల ప్రాంగణంలో బుక్స్, స్టేషనరీ అమ్మవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ చాలా బడులు ఈ తంతును కొనసాగిస్తున్నాయని తెలిపారు. "హైదరాబాద్ నగరంలో ప్రైవేటు బడుల నిర్వహణ దారుణంగా ఉంటోంది. ఇరుకైన భవనాల్లో తరగతులు నిర్వహిస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస మౌలిక వసతులు కూడా కల్పించటం లేదు. టెట్ అర్హత సాధించిన వారినే టీచర్లుగా రిక్రూట్ చేసుకోవాలి. ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. ప్రైవేటు టీచర్లు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి పే స్కేల్ అమలు చేయాలి. ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కల్పించాలి. నిబంధనలు పాటించని స్కూళ్ల అనుమతులను రద్దు చేయాలి. ఫీజుల

## 'రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటో'?

-మొదటిపేజీ తరువాయి

గిన్నిస్ బుక్ రికార్డు. కేటీఆర్ ఏసీబీ విచారణ అంతా టైంపాస్ నిరుపయోగంగా సముద్రంలోకి వెళుతున్న నీటిని రెండు రాష్ట్రాలు వాడుకోవాలి అని కేసీఆర్ చెప్పారు. లీకేజీ పాయింట్ తుపాకుల గూడెం బ్యారేజి వద్ద ఉండాలని కేసీఆర్ తెలిపారు. పోలవరం వద్ద లీకేజీ పాయింట్ పెడితే తెలంగాణకు అన్యాయం జరుగుతుంది. సీఎం రేవంత్ కేంద్ర ప్రభుత్వంతో తుపాకుల గూడెం వద్ద లీకేజీ పాయింట్‌ను చేపట్టాలని ఎందుకు చెప్పడం లేదు? రేవంత్‌కు చంద్రబాబుకు ఉన్న లాలూచీ ఏంటి? రేవంత్ నల్లమల టైగర్ కాదు.. పేపర్ టైగర్ రేవంత్. చంద్రబాబు ప్రభుత్వం తెలంగాణపై అక్రమంగా నిర్మిస్తున్న నీటి ప్రాజెక్ట్‌లపై కోర్టుకు వెళ్తాం. బనక చర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం. కేటీఆర్‌పై ఏసీబీది టైం పాస్ విచారణ. ఇలాంటి విచారణలు చాలా చూశాం. హరీష్ రావుకు అస్వస్థత విషయం నాకు తెలియదు. నేను ఏ కార్యక్రమం చేసినా బీఆర్ఎస్ కార్యకర్తలు వస్తున్నారు. బీఆర్ఎస్‌కు తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థ' అని కవిత స్పష్టం చేశారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**హైదరాబాద్ :** భువనగిరి జిల్లా వాసాలమర్రి గ్రామంలో ఇండ్ల నిర్మాణం పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో మోసపోయిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. "వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు 2020 నవంబర్ 1న ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ ఆనాడు ప్రకటించారు. 2021 జూన్ 22న గ్రామసభ నిర్వహించి స్థానికులతో సహపంక్తి భోజనం చేశారు. బంగారు వాసాలమర్రిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ వాస్తవంగా ఆరోజు నుంచి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయే 2023 డిసెంబర్ 7వ తేదీ వరకు వాసాలమర్రి వైపు కన్నెత్తి చూడలేదని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. ఆయన ఫాంహౌస్‌కు వెళ్లడానికి రోడ్డు విస్తరణ కోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను కూల్చివేసి నిలువ నీడ లేకుండా చేశారు. ఆ బాధితులు ఇండ్లు కోల్పోయి తాత్కాలికంగా గుడిసెలు, టెంట్లు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నారు. బంగారు వాసాలమర్రి దేవుడెరుగు.. ఉన్న ఇండ్లను కోల్పోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అక్కున చేర్చుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆదేశాల మేరకు వాసాలమర్రి గ్రామంలో సర్వే నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను గుర్తించడం జరిగింది. అర్హులైన 205 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం. ఇందుకు సంబంధించిన మంజూరు పత్రాలను గురువారం నాడు నేనే స్వయంగా వారికి అందజేస్తున్నాను. దేశానికి దశ దిశ చూపిస్తా అని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ దత్తత గ్రామ ప్రజలకు పంగనామాలు పెట్టారు. కొత్త ఇల్లు రాలేదు.. ఉన్న ఇల్లు పోయింది. ప్రజల అవసరాలను ఆశలను వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకున్నారని చెప్పడానికి వాసాలమర్రి గ్రామమే ఒక నిదర్శనం" అని అన్నారు.

# వానొస్తే... హైడర్ బాద్

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరం పేరుకు విశ్వనగరం..వానొస్తే నరకం. కొద్దిపాటి వానస్తే చాలు మెయిన్ రోడ్డలలో నీరు నిలిచిపోతుంది. దీనితో వాహనదారులు నానా యాతన పడుతున్నారు. గత ప్రభుత్వాలు ఈ సమస్యపై ఏనాడూ దృష్టి పెట్టకపోవడంతో వానాకాలంలో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవుతన్నాయి. ఇళ్లలోకి నీరు వచ్చి చేరడంతో ఖరీదైన వస్తువులన్నీ పాడైపోతున్నాయని జనం గగ్గోలు పెడుతున్నారు. అయితే తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇకపై ఈ సమస్యలకు పరిష్కారం లభించనుంది. జీహెచ్ఎంసీ అధికారులు దీనిపై కార్యాచరణ సిద్ధం చేశారు. నెల రోజుల వ్యవధిలో దీనికి సంబంధించిన పనులను పురపాలక శాఖ ఆధ్వర్యంలో బల్దియా అధికారులు మొదలు పెట్టి పూర్తి చేయబోతున్నారు. వర్షాలతో చెరువులుగా మారే ప్రాంతాల్లో దానికి సమాంతరంగా పెద్ద సంపు తవ్వి అందులోకి మళ్లించే ఏర్పాటు చేయనున్నారు. ఈ సంప్ నుంచి నీటిని మోటార్లు ద్వారా సమీపంలోని అతిపెద్ద నాలాలకు తరలిస్తారు. ఏకధాటిగా 2సెం.మీ.ల వర్షం పడితే చాలు దాదాపు 50చోట్ల చెరువుల్లా మారుతున్నాయి. ఇందులో 20 వరకు ప్రధాన ప్రాంతాల్లో మోకాలి లోతు నీరు నిలుస్తోంది. మొదటి దశలో 12 చోట్ల సంపులు నిర్మించాలని నిర్ణయించారు. పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. ఈ నెలాఖరుకే పనులు పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నుంచి శంషాబాద్ వెళ్లే మార్గంలో పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే కింది భాగంలో పిల్లర్ నంబర్ 264 శివరాంపల్లి దగ్గర భారీ వర్షం పడితే ఈ ప్రాంతం చెరువుగా మారుతోంది. రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా దీనికి సమీపంలోని ప్రభుత్వ స్థలంలో 1.50లక్షల లీటర్ల సామర్థ్యంతో సంపును నిర్మించనున్నారు. ఈ నీటిని వెంటవెంటనే మోటార్ల ద్వారా బుల్కాపూర్ నాలాలోకి తరలిస్తారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ నీరు నిల్చే ప్రాంతాల్లోనూ ఇలాగే సంపుల నుంచి సాగర్‌లోకి పంపించనున్నారు. రాజ్‌భవన్ రోడ్డులోని లేక్ వ్యూ అతిథి గృహం దగ్గర సంపును తవ్వబోతున్నారు. మొదటి దశ



పనులు పూర్తయిన తరువాత రెండో దశలో మరికొన్నిచోట్ల నిర్మించాలని నిర్ణయించారు

### సిటీలో 25 వేలకుపైగా మ్యాన్ హోల్స్

హైదరాబాద్ లోని రహదారులు నిత్యం రద్దీగా ఉంటాయి. ప్రతీరోజూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదువుతూనే ఉంటాయి. ఇక వర్షం కురిసిందంటే కిలో మీటర్ దూరం వెళ్లాలంటే గంటల సమయం పడుతుంది. దీనికితోడు ఎక్కడ మ్యాన్ హోళ్లు ఉంటాయోనన్న ఆందోళన. పలువురు వాహనదారులు మ్యాన్ హోళ్లలో పడి మరణించిన సందర్భాలు ఉన్నాయి. అయితే, గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న లోతైన మ్యాన్ హోళ్లను ప్రజలు గుర్తించేలా జలమండలి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. అవి అత్యంత ప్రమాదకరమని చెప్పేలా వాటికి ఎరుపు రంగును అద్దుతోంది. గ్రేటర్ పరిధిలో మొత్తం 25వేలకుపైగా లోతైన మ్యాన్ హోళ్లు ఉన్నాయి. వీటిపై సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయడంతోపాటు, వాటిని ప్రజలు తేలికగా గుర్తించేందుకు ఎరుపు రంగు పూస్తున్నారు. తద్వారా వానా కాలంలో, వర్షాలు పడిన సమయంలో మ్యాన్ హోళ్లలో పడకుండా ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసేందుకు అవకాశం ఉంటుంది. ఇదిలాఉంటే.. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసినప్పుడు రహదారులపైకి భారీగా వర్షపు నీరు చేరుతుంది. ఆ నీరు వెళ్లుందుకు కొందరు మ్యాన్ హోళ్లను తెరుస్తుంటారు. తద్వారా వాహనదారులకు ప్రమాదం పొంచిఉంటుంది. అలాంటి పరిస్థితి లేకుండా జలమండలి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. దీనికితోడు మ్యాన్ హోళ్లను ఎవరైనా తెరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. జలమండలి చట్టం 1989 సెక్షన్ 74 ప్రకారం అక్రమంగా మ్యాన్ హోళు తెరిస్తే క్రిమినల్ కేసులు పెట్టే అధికారం జలమండలికి ఉంది. దీంతో ఎవరైనా తమ ఇష్టానుసారంగా ఎరుపు రంగువేసిన మ్యాన్ హోల్స్ తెరిస్తే ఇక నుంచి జైలు ఊచలు లెక్కించాల్సిందే. నగర వాసులు ఎరువు రంగు వేసిన మ్యాన్ హోల్స్ జోలికి ఎట్టిపరిస్థితుల్లో వెళ్లకండి. మరోవైపు సీవరేజ్



## ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యం

-మొదటిపేజీ తరువాయి

కౌన్సిల్ భేటీలో కేసీఆర్ అన్నారు. 3వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని మొదట మాట్లాడింది కేసీఆరే. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో అంతా దస్త్రాల రూపంలో ఉంది. రాయలసీమకు గోదావరి జలాల తరలింపుపై చర్చించుకున్నామని ఆనాడు తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారు. గోదావరి–బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నాం. నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. గోదావరి– బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించాం. అన్ని పార్టీలను కలుపుకొని పోరాడుతాం. తెలంగాణకు కృష్ణాలో 299 టీఎంసీలు సరిపోతాయని ఆనాడు కేసీఆర్ ఒప్పుకొని సంతకం చేశారు. ఆనాడు కేసీఆర్ చేసిన సంతకం ఇవాళ తెలంగాణకు ప్రతిబంధకంగా మారింది" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**సీఎం వ్యాఖ్యలు ఖండించిన భారాస ఎంపీ**

మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న భారాస ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభ్యంతరం తెలిపారు. ఆనాడు తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ మాట్లాడారని వివరణ ఇచ్చారు. కృష్ణానదిని కలుపుతూ గోదావరి జలాలు తీసుకెళ్తే అభ్యంతరం లేదని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. సమావేశం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందన్నారు.

తెలంగాణ రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైదరాబాద్: ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అఖిలపక్ష ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో పాటు, భాజపా ఎంపీలు డీకే అరుణ, రఘునందన్‌రావు, భారాస ఎంపీ రవిచంద్ర, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. "గోదావరి–బనకచర్లపై అన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నాం. రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి

# సాగులో టెక్నాలజీ


**అదిలాబాద్ :** ఒకప్పుడు దుక్కి దున్నాలన్నా, విత్తనాలు వేయాలన్నా, ఎరువులు చల్లాలన్నా, కలుపు తొలగించాలన్న ప్రతి పని ని రైతులు కూలీలు చేసుకునేవారు. లేదా ఒకరికొకరు పరస్పరం అవగాహనతో పనులు కానిచ్చేవారు. కానీ ప్రస్తుతం ట్రెండు మారింది. ప్రతి పనిని సమయం, డబ్బు వృథా చేయకుండా రైతులు వినూత్న రీతిలో వ్యవసాయం చేసుకుంటున్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తూ, యాంత్రికరణతో ముందుకు సాగుతున్నారు. రాను రాను హైటెక్ కాలంలో కూలీల కొరత కారణంగా సకాలంలో ఎరువులు, విత్తనాలు అల కడానికి యంత్రాలను ఉపయోగిస్తూ డబ్బును సమయాన్ని ఆదా చేసుకుంటున్నారు. వానకాలం సాగు మొదలైంది. అడపాదడప వర్షాలు పడుతుండడంతో రైతులు పొలం బాట పడుతున్నారు. దుక్కి దున్నడం మొదలుకొని విత్తనాలు వేయడం, ఎరువులు వేయడం, కలుపులు తీయడం వరకు గతంలో కూలీలతో చేసే పనిని యంత్రాలతో చేస్తున్నారు. కూలి రేట్లు పెరగడంతో రైతులు యంత్రాల పైన దృష్టి సారిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో యాంత్రీకరణ క్రమక్రమంగా పెరుగుతోంది. యాంత్రీకరణ లేక ముందు రైతులు ఎవరు ఎద్దులతో వారు అరకతోనే అన్ని రకాల విత్తనాలు వేసేవారు. ఎకరం పొలంలో విత్తనాలు నాటడానికి కనీసం ముగ్గురు నుంచి నలుగురు కూలీలు, అరక అవసరమయ్యేది. అయితే కూలి రేట్లు పెరగడంతో రైతులు యంత్రాలతో పనులు చేయిస్తున్నారు. ఒక్కో కూలీకి రోజుకు విత్తనాలు వేయడానికి రూ. 300 నుంచి రూ. 400, అరక మనిషికి రూ. 1000, ఎద్దులకు రోజుకు 3000 కిరాయి ఉంది. మొక్కజొన్న సాగుకు ఎకరానికి విత్తనాలు వేయడానికి రూ. 4,000 నుంచి రూ. 5,000 వరకు అవుతున్నాయి. అదేవిధంగా పసుపుకు రూ. 5000 నుంచి రూ. 7,000 వరకు అవుతున్నాయి. కానీ అదే ఎకరం మొక్కజొన్న విత్తనాలు ట్రాక్టర్ తో వేయడానికి రూ. 2000, పసుపు వేయడానికి రూ. 3500 ఖర్చు మాత్రమే అవుతున్నాయి. దీంతో సమయం తగ్గడంతో పాటు సాగు ఖర్చులు కూడా సగానికి తగ్గుతున్నాయని రైతులు చెబుతున్నారు.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో మినహా మైదానంలో రైతులంతా ట్రాక్టర్లు డ్రోన్లు,తదితర యంత్రాలపైనే వ్యవసాయం చేస్తున్నారు. అన్ని రకాల విత్తనాలు యంత్రాలతోనే నాటుతున్నారు. పంట పొలాల్లో పురుగుల మందుల పిచికారి, ఎరువులు చల్లడం, విత్తనాలను వేయడం వంటి తదితర పనులకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారు. సేద్యానికి కూలీల కొరత ప్రధాన సమస్యగా మారిన తరుణంలో దాన్ని అధిగమించేందుకు అన్నదాతలు డ్రోన్లు ఉపయోగిస్తున్నారు. అదిలాబాద్ జిల్లాలో కొందరు యువకులు వ్యవసాయంపై అవగాహన కోసం హైదరాబాదు లాంటి పట్టణ ప్రాంతాల్లో శిక్షణ పొంది డ్రోన్లు కొనుగోలు చేసుకుని ఆయా గ్రామాల్లో రైతులకు సేద్యం అందిస్తూ ఉపాధి పొందుతున్నారు. రోజుల శిక్షణ తీసుకున్న అనంతరం ఐదు లక్షలతో డ్రోన్లు కొనుగోలు చేసి పంట పొలాల యజమానులకు సంప్రదించి పురుగు మందు పిచికారి కోసం కిరాయిలకు ఇస్తున్నారు. డ్రోన్ల ద్వారా సమయంతో పాటు పురుగుమందులు వృథా కాకుండా ఉంటాయని రైతు గంగారెడ్డి చెప్పారు. చేతి పంపు ద్వారా పిచికారి చేస్తే ఎకరానికి అయ్యే ఖర్చులలో డ్రోన్ ద్వారా పిచికారి చేస్తే సుమారు రూ. 1000 ఆదా అవుతాయని, 20 నిమిషాలలో ఎకరం పొలానికి పురుగుమందు పిచికారి చేయవచ్చు అని

## సంపాదకీయం

# నరమేధంపై గ్రేటా తెగువ

హిట్లర్, ముస్సోలినీలను మించి నరమేధం సాగిస్తున్న నెతన్యాహు సర్కారుపై, దానికి సమస్త వనరులను కట్టబెడుతున్న అమెరికా తీరుపై ప్రపంచవ్యాప్తంగా యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. పసిబిడ్డలు, మహిళలనుసైతం శత్రువులుగా చూస్తూ సహాయ కేంద్రాల వద్దకు ఆహారం కోసం వచ్చిన వారిని సైతం చంపుతున్న ఇజ్రాయిల్ దుర్మార్గం యువతను కదిలించివేస్తోంది. ప్రముఖ పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్‌బర్గ్, పాలస్తీనా సంతతికి చెందిన యూరోపియన్ పార్లమెంట్‌లో ఫ్రెంచి సభ్యురాలు రిమాహసన్‌తోపాటు పన్నెండు మంది యువ కార్యకర్తల బఅందం ఈ నెల ఒకటిన సిసిలీ నుంచి బ్రిటీష్ నౌక మాడ్‌లీన్‌లో గాజాకు బయల్దేరింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఆ స్థాయికి మించి 55 వేలమందికిపైగా అమాయ కులను, అందులోనూ అత్యధికంగా మహిళలు, చిన్నారులను ఇజ్రాయిల్ పొట్టన పెట్టుకుంది. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థి కేంద్రాలతో సహా కీలకమైన మౌలిక వసతులన్నింటినీ నాశనం చేసింది. ఇరవై లక్షలకుపైగా నివాసాలను భస్మీపటలం చేయడంతోపాటు డేరాల కింద తలదాచుకుంటున్న వారిని మాటిమాటికీ ఖాళీ చేయిస్తోంది. గాజాలోకి ఆహారం, ఇతర నిత్యావసరాలు తీసుకొచ్చే మానవతా సాయాన్ని సైతం అడ్డుకుంటోంది. పాలస్తీనా జాతి నిర్మూలన చేయాలన్న లక్ష్యంతో మానవతా విపత్తులోకి నెట్టిన ఇజ్రాయిల్ దుర్మార్గం మత, జాతి ఉన్మాదులకు మానవత్వం ఉండదనడానికి మరో రుజువు. ఈ ఘాతుకాలన్నీ అంతర్జాతీయంగా చర్చనీయాంశం చేయాలని, ఇజ్రాయిల్ సముద్ర దిగ్బంధనాన్ని ఛేదించి పిల్లల కోసం పాలు, ఆహార పదార్థాలు, అత్యవసర వైద్య పరికరాలు, ఇతర జీవనావసరాలను అందజేసేందుకు ఫ్రీడమ్ ఫ్లోటిల్లా ఆధ్వర్యాన బ్రిటీష్ నౌక మాడ్‌లీన్ బయల్దేరింది. గాజాకు 200 కిలోమీటర్ల దూరంలో అంతర్జాతీయ జలాల్లోనే ఈ నౌకను ఇజ్రాయిల్ నిర్బంధించడం, సహాయం అందకుండా చేయడం అమానుషం. నిర్బంధంలోకి తీసుకున్న గ్రెటా థన్‌బెర్గ్‌తో సహా నలుగురిని స్వదేశాలకు పంపివేసింది. ఇజ్రాయిల్ నిర్బంధంలోనే ఉన్న మిగిలిన వారు స్వదేశాలకు వెళ్లడానికి నిరాకరించి, ఆందోళన చేస్తున్నారు. తనను, తన సహచరులను అంతర్జాతీయ జలాల్లో కిడ్నాప్ చేశారన్న గ్రెటా ఇజ్రాయిల్ అధికారులు తమ పట్ల వ్యవహరించిన అమానవీయమైన తీరు పాలస్తీనియన్ల వేదనతో పోలిస్తే లెక్కలోకి రాదన్నారు. దిగ్బంధనాన్ని ఛేదించడం దేశాల చట్టపరమైన బాధ్యత, మనందరి నైతిక బాధ్యత అన్న ఐక్యరాజ్య సమితి ప్రత్యేక దూత ఫ్రాన్సెసా అల్బనీస్ మాటలను లెక్కచేయని ఇజ్రాయిల్, అమెరికాల తీరు దుర్మార్గం. ఈ ప్రతిఘటన ద్వారా ఇజ్రాయిల్ నరమేధాన్ని మరోసారి అంతర్జాతీయ సమాజం ముందుంచిన గ్రెటా థన్‌బర్గ్ బృందం కృషి అభినందనీయం. ఇంతటి రాక్షసకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు నేటికీ అమెరికా వంత పాడుతూనే ఉంది. గ్రెటాకు కాస్త కోపం ఎక్కువనుకుంటా, ముందుగా ఆమె కోపాన్ని తగ్గించుకునే క్లాసులకు వెళ్లాలంటూ ట్రంప్ ఉచిత సలహా ఇచ్చారు. 'ఎముకలు క్రుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి! నెత్తురుమండే శక్తులు నిండే సైనికులారా రారండి' అన్న శ్రీశ్రీ 'మరో ప్రపంచం' పిలుపు యువతకు అభ్యుదయ మార్గానికి దిశానిర్దేశం చేస్తూనే ఉంటుంది. అందువల్ల అటువంటి చచ్చు సలహాలు ఉద్యమకారుల స్ఫూర్తిని ఏమాత్రం ప్రభావితం చేయవు. ఇజ్రాయిల్ దుర్మార్గాలపై ఇటీవల అమెరికా గడ్డ మీద గర్జించిన యువ విజ్ఞాన వేత్త మేఘా వేమూరిని గుర్తు చేసుకోవడం అవసరం. 'మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకుని మా జీవితంలో ముందుకు సాగడానికి సిద్ధమవుతుంటే, గాజాలో విశ్వవిద్యాలయాలే లేకుండా పోయాయి' అంటూ తన భవిష్యత్‌ను సైతం పణంగా పెట్టి ప్రశ్నించిన ఆమె తీరు యువతకు స్ఫూర్తిదాయకం. పాలస్తీనాకు అనుకూలంగా మాట్లాడటమే నేరమన్నట్టు ప్రతిష్టాత్మక హార్వర్డ్ సహా పలు యూనివర్సిటీలకు నిధులను నిలిపివేస్తున్న, విద్యార్థులను విచక్షణా రహితంగా అరెస్టులు చేస్తూ, బేడీలు వేసి పంపిస్తున్న మితవాద ట్రంప్ పాలనలో భారత సంతతికి చెందిన మేఘా చూపినపాటి తెగువ చూపలేని మోడీ సర్కారు తీరు సిగ్గుచేటు. మనదేశంలో పెరుగుతున్న ఉన్మాదాన్ని ఆదిలోనే అడ్డుకోవడం ఎంత అత్యవసరమో ఇజ్రాయిల్ పరిణామాలు హెచ్చ రిస్తున్నాయి. దురాక్రమణదారైన ఇజ్రాయిల్ పట్ల సందిగ్ధ, బుజ్జగింపు ధోరణిని ఇప్పటికైనా కేంద్రం విడనాడాలి. అమాయకుల ఊచకోతను, యుద్ధ నేరాలను ఖండించాలి. సైనిక, భద్రతా సహకారాన్ని నిలిపివేయాలి. శతాబ్దానికిపైగా పాలస్తీనాకు అండగా నిలిచిన మనదేశ చారిత్రక వైఖరిని కొనసాగించాలి. కేంద్రంపై ఒత్తిడిని పెంచేందుకు సంఘీభావం కోసం

# స్థానిక సంస్థల ఎన్నికలు: బీసీ రిజర్వేషన్ల సంక్లిష్టం



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు మరోసారి సమీపిస్తున్న వేళ, బీసీ రిజర్వేషన్ల అంశం రాజకీయ, న్యాయ, సామాజిక వేదికలన్నింటినీ కలకలం రేపుతోంది. ముఖ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన "బీసీలకు 42% రిజర్వేషన్" హామీ, ఇప్పుడు కార్యరూపం దాల్చే దశకు వచ్చినపుడు అనేక ప్రశ్నలు, సందేహాలు, అడ్డంకుల మధ్య దూసుకు పోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల సమీపంలో బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి సమగ్ర చర్చకు దారి తీసింది. తెలంగాణలో ఇటీవల ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో బీసీలకు స్థానిక సంస్థల స్థాయిలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని స్పష్టంగా ప్రకటించింది. ఈ హామీ సామాజిక న్యాయ పరిరక్షణలో కొత్త ఒరవడి తీసుకు రాగలదా? లేక మరొకసారి రాజకీయ వాగ్దానంగా మిగిలి పోతుందా? అన్న ప్రశ్నలు ప్రజాస్వామ్య పరిరక్షక వర్గాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. భారత రాజ్యాంగం 73వ, 74వ సవరణల ద్వారా దేశంలో ప్రజాపాలన వికేంద్రీకరణ దిశగా పదునెక్కింది. గ్రామ పంచాయతీ నుండి మహానగర పాలక సంస్థల వరకు ఎన్నికల ద్వారా ఏర్పడే స్థానిక సంస్థలకు సముచితంగా ప్రజాప్రతినిధులను ఎంపిక చేసుకోవడంలో సామాజిక న్యాయం కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయ ప్రాతినిధ్యాన్ని గట్టి చేయాలనే ఆవశ్యకత రాజ్యాంగమే గుర్తించింది. అయితే ఈ రిజర్వేషన్ల అమలులో అనేక అనిష్టపరిణామాలు, న్యాయ సవాళ్లు, రాజకీయ లబ్దిపరచు కునే ప్రయత్నాలు దర్శనమిస్తున్నాయి. ఇందులో ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల అంశం అత్యంత సంక్లిష్టంగా రూపాంతరం చెందింది. రాష్ట్రానికి రాష్ట్రానికి బీసీ వర్గీకరణలో భిన్నత ఉంది. బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎటువంటి స్థితిలో ఉన్నారన్నదానిపై సమగ్ర అధ్యయనం చేయకుండానే వాటికి కోటాలను ఖరారు చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతోంది. సుప్రీంకోర్టు ఇచ్చిన అనేక తీర్పుల్లో బీసీలకు రిజర్వేషన్ అమలులో మూడు ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ఒకటి – శాస్త్రీయంగా సేకరించిన డేటా ఆధారంగా బీసీల వెనుకబడిన స్థితిని నిర్ధారించాలి. రెండు –రిజర్వేషన్ల ప్రభావం ప్రజాస్వామ్య సమతుల్యంపై ఎలా ఉంటుందో పరిశీలించాలి. మూడవది – మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. ఈ నిబంధనల మధ్య కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ హామీ రాజ్యాంగ బద్ధతకు అనుగుణమా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో బీసీల సంఖ్య సుమారు 50 శాతం వరకు ఉన్నదని కొన్ని సర్వేలు సూచించినా, రాష్ట్ర స్థాయిలో శాస్త్రీయంగా ధృవీకరించిన డేటా ఇప్పటికీ అందుబాటులో లేదు. 2010లో సుప్రీంకోర్టు మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ఇచ్చిన తీర్పులో, లెక్కించ తగిన డాటా లేకుండా రిజర్వేషన్లు ఇవ్వడం సబబు కాదని స్పష్టం చేసింది. ఈ తీర్పు ఆధారంగా ఇటీవలే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్లపై ఎన్నికల ప్రక్రియ నిలిపివేయబడ్డ సందర్భాలు ఉన్నాయి. అదే బాటలో 2022లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బీసీ రిజర్వేషన్ల గడిచిన అనుసరణలు సైతం వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు ముందు ఆయా న్యాయ మార్గదర్శకాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటు బీసీ వర్గాలు మాత్రం 42 శాతం హామీ అమలుపై స్పష్టత కోరుతున్నాయి. దశాబ్దాలుగా స్థానిక సంస్థల రాజకీయాల్లో బీసీ వర్గాల అధికార ప్రాతినిధ్యం పెరిగినప్పటికీ, వాటిలోనూ కొద్ది వర్గాలకే పదేపదే అవకాశాలు లభిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. బీసీల్లోని వివిధ ఉపవర్గాలకు న్యాయం జరగాలంటే, రిజర్వేషన్లలో శ్రేణీకరణ అవసరమని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన రోహిణీ కమిషన్ నివేదిక ప్రకారం, బీసీల్లో 15 శాతం వర్గాలే దాదాపు 80 శాతం రిజర్వేషన్‌ను వినియోగిస్తున్నాయని తేలింది. ఈ వాస్తవాల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ పెంపునే కాకుండా, ఆ రిజర్వేషన్ పంపిణీ పద్ధతి పట్ల కూడా స్పష్టత అవసరం. ఇంకా మరో సమస్య ఏమిటంటే, బీసీ రిజర్వేషన్ల అమలును స్థానిక రాజకీయ నాయకులు, పార్టీలు నియంత్రిస్తున్న విధానం. వాస్తవంగా సామాజికంగా వెనుకబడిన వారికి అవకాశం రావాల్సిన చోట, పార్టీ అధినేతల బంధువులు, అనుచరులు, అదే వర్గానికి చెందినవారే పదే పదే పదవులను అధిష్ఠించడ మవుతోంది. దీని వలన అసలు రిజర్వేషన్ ఉద్దేశానికి విరుద్ధంగా సామాజిక సమానత్వం దెబ్బతింటోంది. ఇక కాంగ్రెస్ హామీపై వస్తున్న విమర్శల్లో ఒకటి – ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి స్పష్టమైన అమలుక్రమాలు లేకపోవడమే. బీసీ రిజర్వేషన్ 42 శాతం చట్టంగా అమలవ్వాలంటే అసెంబ్లీలో చట్టం చేయడమే కాకుండా, ప్రస్తుతం ఉన్న మహిళా, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి మొత్తంగా 50 శాతం మించకుండా ఉండాలన్న రాజ్యాంగ పరిమితిని ఎట్టి పరిస్థితుల్లోనూ మించలేము. అటువంటి పరిస్థితిలో బీసీలకు అదనంగా రిజర్వేషన్ ఇవ్వాలంటే, కేంద్ర రాజ్యాంగ సవరణల సహకారం కూడా అవసరమవుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశం కేవలం సంఖ్యల గణితం కాదనే విషయాన్ని గుర్తించాలి. ఇది శతాబ్దాల నాటి అసమానతల పరిహార యత్నం. ప్రజాస్వామ్యంలో ప్రతినిధిత్వం కేవలం ఓట్ల మీద ఆధారపడి ఉండకూడదు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్నదే రిజర్వేషన్ లక్ష్యం. కానీ ఆ లక్ష్యాన్ని ఆచరణలో అమలు చేయాలంటే, సమగ్ర డేటా, శాస్త్రీయ పద్ధతులు, పారదర్శక విధానాలు, రాజకీయ సంకల్పం అవసరం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ బీసీ వర్గాలకు ఆశను కలిగించినా, దానిని కార్యరూపం దాల్చించాలంటే రాజకీయ ప్రకటనలకన్నా పైగా చట్టబద్ధ ప్రణాళిక అవసరం. ఒకవేళ ప్రభుత్వం శాస్త్రీయంగా బీసీ జనాభా గణాంకాలను సేకరించి, హైకోర్టు – సుప్రీంకోర్టుల మార్గదర్శకాలను అనుసరిస్తూ, అవసరమైతే కేంద్రంతో రాజ్యాంగ సవరణపై చర్చ జరిపితేనే ఈ సమస్యకు సుస్థిర పరిష్కారం కనుగొన గలుగుతుంది. లేదంటే ప్రతి ఎన్నికల నాటికి ఇదే సమస్య రాజకీయం చెంది, బీసీల సామూహిక ఆకాంక్షలు ఒక రాజకీయ నినాదంగా మిగిలిపోతాయన్నది దురదృష్టకరం. బీసీ రిజర్వేషన్ల అంశం పై దృష్టి సారించే సమయం ఇది. ఇది కేవలం ఓట్ల కోసం తాత్కాలిక పథకంగా కాక, శాశ్వత సామాజిక న్యాయ సాధనగా మారేందుకు పాలకుల చిత్తశుద్ధి నిర్దేశకంగా నిలవాలి. ప్రజాస్వామ్యంలో నమ్మకం నిలబెట్టాలంటే, హామీల అమలు తప్పనిసరి. హామీలను కార్యరూపం దాల్చే విధంగా

# గణిశాస్త్ర మేధావి బ్లేజ్ పాస్కల్



అన్ని వయసులవారూ నేడు వాడే చిన్ని యంత్రం కాలుక్కు లేటరు. కూడికలు, తీసివేతలు, హెచ్చ వేతలు, భాగహారాలు ... ఒకటేమితి, లెక్కల్లో వచ్చే ప్రతి అంశాన్నీ అతివేగంగా పరిష్కరించి తెరమీద చూపిస్తుంది. ఇది విద్యార్థులకు, వ్యాపార సంస్థలకు, అనేకులకు అనేక విధాలుగా ఉపయోగ పడుతుంది . దీన్ని కనుగొన్నశాస్త్రజ్ఞుడే బ్లెయిస్ పాస్కల్. పాస్కల్ (జూన్ 19, 1623 – ఆగష్టు 19, 1662) పాస్కల్ సూత్రం కనిపెట్టిన శాస్త్రవేత్త. ప్రఖ్యాతి గాంచిన గణిత శాస్త్రవేత్త, భౌతిక శాస్త్రజ్ఞుడు, ఆధ్యాత్మిక తత్వవేత్త. బ్లేజ్ పాస్కల్ జూన్ 19, 1623 న ఫ్రాన్స్ యొక్క దక్షిణ –మధ్య ప్రాంతంలో ఆవర్గ్నె ప్రాంతంలో క్లెర్మాంట్‌లో జన్మించాడు. ఈ ప్రాంతం ఉంది. చిన్న వయసులోనే మరణించిన గణిత మహా మేధావి. ఫ్రాన్స్‌కి చెందిన పాస్కల్ 7 యేండ్ల వయస్సు నుండే జామెట్రీ పట్ల విపరీతమైన ఆసక్తిని ప్రదర్శిస్తూ అందరినీ ఆశ్చర్య పరచే వాడట, 12 ఏళ్ళ వయస్సులోనే ఒక త్రిభుజం లోని మూడు కోణాల మొత్తం రెండు లంబకోణాల మొత్తానికి సమానంగా ఉంటుందనే సిద్ధాంతాన్ని ప్రవేశ పెట్టాడు. దీంతో ఈయన తండ్రి పాస్కల్ ను గణితం చదవడానికి ఎక్కువగా ఆసక్తి చూపాడు. అందరూ వేనోళ్ళ కొనియాడుతున్న "యూనివర్సల్ థీరం ఆఫ్ జామెట్రీ" పాస్కల్ రూపొందించినదే. పదహారేళ్ల వయసులో శంఖు పరిచ్ఛేదాల గురించి గొప్ప వ్యాసం రాసి మహామహా గణితవేత్తలే ముక్కున వేలు వేసుకునేట్టు చేశాడు పాస్కల్. ఆ కృషిలో బయట పడ్డదే పాస్కల్ సిద్ధాంతంగా తరువాత పేరు పొందింది. శంఖు పరిచ్ఛేదంలో అంతర్లి ఖితమైన ఏదైనా షడ్భుజి యొక్క అభిముఖంగా ఉండే అంచులని కలుసుకునే వరకు పొడిగిస్తే, ఆ మూడు జతల అభిముఖ అంచులూ కలిసే మూడు ఖండన బిందువులూ ఒకే సరళరేఖలో ఉంటాయి. ఈ సిద్ధాంతం ప్రకారం... షడ్భుజి ఆరు భుజాలు (లేదా బాహువులు) గల బహుభుజి. ఆ భుజాలు సమానంగా ఉండనక్కర్లేదు. ఆరు భుజాలు ఉన్నాయి గనుక ఒకటోది, నాలుగోది అభిముఖంగా ఉంటాయి. అలాగే 2–5, 3–6 జతల భుజాలు కూడా అభిముఖంగా ఉంటాయి. ఈ అభిముఖంగా ఉండే భుజాల జతలని పొడిగిస్తే ఎక్కడో అక్కడ కలుస్తాయి. అలా వచ్చిన మూడు ఖండన బిందువులు ఒకే సరళ రేఖ మీద ఉంటాయని సిద్ధాంతం చెప్తుంది. పాస్కల్ సిద్ధాంతం 1639 లో ప్రచురించ బడింది, "ది కోనిక్స్ ఎస్సే". పాస్కల్ యొక్క ఆధ్యాత్మిక షడ్భుజి అని పిలుస్తారు. ఆయనకు 17 ఏళ్ళు వచ్చినప్పుడు ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు డెస్ కార్టెస్ ఆయనలో ఒక గొప్ప మేధావిని చూసి ప్రశంసించాడు. అంతటి సమర్థుడు బ్లెయిసీ పాస్కల్. పాస్కల్ త్రిభుజం గురించి, దాని లక్షణాల గురించి 20ఏళ్ళ వయసుల ఓ పుస్తకం రాశాడు. పాస్కల్ జీవితమంతా ఫ్రాన్స్ లోనే గడిచింది. ఆయన తండ్రి అక్కౌంటెంట్ గా పని చేసేవాడు. రాత్రీ పగలూ లెక్కలు చేసేవాడు. తండ్రి పడుతున్న కష్టం చూచి పాస్కల్ లెక్కలు చేసే యంత్రాన్ని రూపొందించాడు. ఈ కాలిక్యులేటింగ్ మెషిన్ కూడికలు, తీసివేతలు, గుణింతాలు, భాగహారాలు వంటివి చేసిపెట్టేది. ఆ మెషీన్ పాస్కల్ తండ్రికి ఎంతగానో ఉపయోగపడేది. అయితే ఈ యంత్రాన్ని తయారు చేయటానికి ఎవరూ ముందుకు రాలేదు. కారణం దానికయ్యే ఖర్చు ఎక్కువ కావటమే. అయినప్పటికీ చాలా కాలం తరువాత 1892 విల్లియం బరగ్బ్ అనే అమెరికన్ పాస్కల్ నమూనాను ఆధారంగా చేసుకునే ఓ కాలిక్యులేటింగ్ మెషీన్ రూపొందించాడు. పాస్కల్ సూత్రం తెలియని విద్యార్థి ఉండరు. ద్రవ పదార్థంలో ఏదైనా ఒక బిందువు వద్ద పీడనాన్ని ఉపయోగించడం జరిగితే ఆ పీడన ప్రభావం ఆ ద్రవ పదార్థం అన్ని పైపులకు సమానంగా విస్తరిస్తుంది. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని సిరెంజ్ ని, హైడ్రాలిక్ ప్రెస్ ను, హైడ్రాలిక్ బ్రేక్ ను రూపొందించటం జరిగింది. పాస్కల్ ఒక త్రిభుజాన్ని కూడా నిర్మించాడు. దీన్ని పాస్కల్ త్రిభుజం అంటారు. ఈ త్రిభుజం సహాయంతో ప్రాబబిలిటీ సమస్యలను సునాయాసంగా చేయవచ్చు. 1643 లో చేసిన గణిత శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత్త ఎవాంజెలిస్టా టోరిసెల్లి రూపొందించిన ప్రయోగాలను పునరావృతం చేశాడు. 1646 నుండి పాస్కల్ శూన్యతను తనిఖీ చేసే ఎంపికలను అధ్యయనం చేయడానికి తనను తాను అంకితం చేసుకున్నాడు. 1653 లో పాస్కల్ వాతావరణ పీడనం గురించి ఒక గ్రంథాన్ని ప్రచురించాడు. హైడ్రో స్టాటిక్స్ అంశం చాలా వివరణాత్మక రీతిలో అభివృద్ధి చేయబడిన మొదటి గ్రంథంగా ఇది పరిగణించ బడుతుంది. పాస్కల్ శాస్త్రవేత్త మాత్రమే కాదు. తత్వవేత్త కూడా. రచయిత కూడ, మతపరమైన పుస్తకాలను ఎన్నింటినో రాసాడు. జామెట్రీ, ప్రాబబిలిటీ, హైడ్రోస్టాటిక్స్, ఎంటగ్రల్ కాలిక్యులస్ ౧ అంశాల మీద ఎన్నో విలువైన పరిశోధనలు చేశాడు. పాస్కల్ ప్రధాన రచనలు పాస్కల్ యొక్క సిద్ధాంతం, పాస్కలిన్, శూన్యత యొక్క ఉనికి లేదా వాతావరణ పీడనంపై ప్రయోగాలు. 1659 లో తీవ్ర అనారోగ్యం పాలై, పాస్కల్ 1662 లో కన్ను మూశాడు. మొదటి కాలిక్యులేటర్ నుండి మొదటి ప్రజా రవాణా సేవ వరకు ఆవిష్కరణలతో అతను చిన్న వయస్సు నుండే ప్రపంచాన్ని విప్లవాత్మకంగా మార్చాడు. ఆయన వెలువరించిన శాస్త్రీయ వాస్తవాలు మాత్రం ఎంతో

# కన్నతల్లి మెడలో గొలుసు చోరీ.. కొడుకు అరెస్ట్



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 18** మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని, స్టేషన్ రోడ్‌లో మే నెల 24వ తేదీన జరిగిన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు ఛేదించారు. కన్నతల్లి మెడలోని బంగారు గొలుసును దొంగిలించి, గుర్తుతెలియని వ్యక్తులపై నెపం మోపిన కొడుకునే నిందితుడిగా తేల్చారు.మందమర్రి రైల్వే స్టేషన్ రోడ్‌లో నివాసముంటున్న విజయపురి పుల్లమ్మ (76) అనే వృద్ధురాలు, అనారోగ్యంతో బాధపడుతూ.. మంచంలో ఉన్న సమయంలో,తేది.మే 24 రాత్రి సుమారు 7 గంటల ప్రాంతంలో.. ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించాడని,ఆమె మనవడు శివ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మందమర్రి పోలీసులు ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మరియు ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ, తమ సాంకేతిక మరియు మానవ వనరుల పరిజ్ఞానంతో దర్యాప్తు చేపట్టగా, బయటి వ్యక్తులు ఈ నేరం చేసి ఉండరని పోలీసులు అనుమానించారు.ఈ క్రమంలో వృద్ధురాలి కొడుకైన విజయపురి శంకరయ్య (65) ప్రవర్తనపై అనుమానం రావడంతో,అతన్ని తమదైన శైలిలో విచారించారు. విచారణలో శంకరయ్య తన నేరాన్ని అంగీకరించాడు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా తానే తన తల్లి మెడలోని బంగారు గొలుసును దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. దొంగతనాన్ని కప్పిపుచ్చుకోవడానికి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఈ దొంగతనానికి పాల్పడ్డారని అందరినీ నమ్మించే ప్రయత్నం చేశానని తెలిపాడు. నిందితుడి నుంచి చోరీ సొత్తయిన రెండు తులాల బంగారు గొలుసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.తర్వాత నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు.ఈ కేసును అత్యంత చాకచక్యంగా, ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన మందమర్రి ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్,మరియు క్రైమ్ టీం కానిస్టేబుళ్లు మహేష్,రాకేష్‌లను రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల డిసిపి,బెల్లంపల్లి ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**వెల్దండ మండల పరిధిలోని బండోని పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వావిళ్ళ కృష్ణయ్య హైదరాబాదు లోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృష్ణయ్యకు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు గ్రామ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నేడు తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో 10:30 గంటలకు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి అన్నారు కావున మండలంలోని సింగల్ విండో చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు యువజన కాంగ్రెస్ మరియు ఎన్ఎస్ యు ఐ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసింది గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఎదగాలి

**జగిత్యాల :** విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానం సాధించాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్, ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి అన్నారు.

## పాస్ పుస్తకం ఉన్న రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలి



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**పాస్ పుస్తకం ఉన్న రైతులందరికీ రైతు భరోసా అందించాలని మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో గాదిర్యాల్ రైతులు బుధవారం మహమ్మదాబాద్ తహసిల్దార్ కు, మండల కేంద్రము వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశారు. రైతు భరోసా నిధులు గ్రామంలో అర్హులైన రైతులకు కూడా అందడం లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన ఓ కార్యకర్త కొన్ని సర్వే నెంబర్లలో తమ పార్టీకి వ్యతిరేకులుగా ఉన్న వారికి రైతు భరోసా నిధులు రాకుండా, అధికారులు గ్రామానికి ఎంక్వయిరీ కి వచ్చినప్పుడు ఫీల్డ్ వెరిఫికేషన్ వెళ్లకుండా ఓ ఇంట్లో కూర్చొని వారికిఅనుకూలంగా ఉన్నవారికి అందరికీ రైతు భరోసా వచ్చేలా అధికారులకు చెప్పి అనుకూలంగా లేని వారికి తీపిచ్చారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాకు ఫోన్ చేసి నేను చెప్పినట్లు వింటే రైతు భరోసా పైసలు ఎట్లా రావో చూస్తానంటూ ఓ కార్యకర్త చెప్తున్నాడని వాపోయారు.గత సీజన్లో కూడా చాలామందికి అర్హులకు రైతు భరోసా నిధులు జమకాకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. అధికారులు పరిశీలించి అర్హులైన రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ రైతులు కోట్ల రాములు, చౌదరి నారాయణ,పుట్టి శంకరయ్య, శీలం హనుమయ్య, బతికే బాలయ్య, పొగాకు రాములు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

భూమి పూజ చేసిన జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ సభ్యులు గుమ్మ కొండా రాములు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మొదటి విడతగా 17 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యాయి .ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు భూమిపూజ నిర్వహించి ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయించారు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇళ్ళు నిర్మించుకోవాలని ఆయన లబ్దిదారులకు చూయించారు. ఈ కార్యక్రమంలో, హౌసింగ్ ఏ ఈ కేదార్నాథ్,గ్రామ కార్యదర్శి తిరుపతయ్య గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొమ్మగోని రవి గౌడ్, నాప మల్లయ్య, ఎముక రవి, గుమ్మకొండ మహేందర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు గుమ్మకొండ బాల్ జంగయ్య,దేవాలయ వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, డీలర్ గుమ్మకొండ రాములు కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య నాయకులు డొక్కా జంగయ్య,డొక్కా బాల్ రాజ్, మొక్తాల బాల్ జంగయ్య, గుమ్మకొండసాయన్న పెరుమాల్ల శ్రీశైలం, కుమ్మరి శ్రీరాములు, డొక్కా రమేష్, గుమ్మకొండ ప్రభాకర్,తాడెం మల్లయ్య, మీసాల పరమేష్, చిక్కొండ శివ, యార రాధా కృష్ణ,మొక్తాల పవన్, జమ్ముల కృష్ణ,డొక్కా శ్రీశైలం, డొక్కా మహేష్, గుమ్మకొండ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్'రాజ్యాంగ వ్యతిరేకం-ఏ ఐ వై ఎఫ్ నిరసన



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**ఆపరేషన్ కగారి పేరుతో మావోయిస్టులు గిరిజనులను పిట్టల్లా కాల్చి చంపడం రాజ్యాంగ వ్యతిరేకమని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ అన్నారు. బుధవారం కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో ఫ్లకార్డులు ధరించి నిరసన తెలిపారు. మాట్లాడుతూ.. ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలన్నారు. అడవుల్లో యురేనియం బాక్సైట్ వంటి విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని మావోయిస్టులను చంపి తరిమేసి కార్పొరేట్లకు కట్టబెట్టటమే ఆపరేషన్ అక్కగారు ఉద్దేశం అన్నారు. పౌరులను కలిసి చంపే హక్కు రాజ్యాంగంలో ఎవరికి కల్పించలేదన్నారు. అడ ఈనెల 23న ఆపరేషన్ కగార్ ఆపాలని హైదరాబాద్ రాజ్ భవన్ ముట్టడి ఉందని పెద్ద సంఖ్యలో పాల్గొనాలి అన్నారు. మావోయిస్టులు గిరిజనులను కాల్చి చంపి పచ్చని అడవుల్లో రక్తపు వేరులు పారిస్తున్నారని, కేంద్రానికి ఈ హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. దేశ పౌరుల డబ్బులు ఖర్చు పెట్టి దేశ పౌరులైన మావోయిస్టులు గిరిజనులను కాల్చి చంపటం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి నాయకులు గోపాలకృష్ణ సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి ఎత్తం విష్ణు నాయకులు రామకృష్ణ చందు రాజేష్ పల్లవి పాల్గొనడం జరిగింది

## మున్సిపల్ డ్రైనేజ్ ఆక్రమణ

- బాధితులు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
- డ్రైనేజ్ తో ఇబ్బంది పడుతున్న ప్రజలు



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మున్సిపల్ పరిధిలోని ఎరుకుల గూడెంలో డ్రైనేజ్ ఆక్రమనకు గురైనట్లు స్థానిక ప్రజల నుండి విమర్శ వస్తున్నాయి. గత కొద్ది రోజుల నుండి ప్రజలు ఈ డ్రైనేజ్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ మాజీ వైస్ చైర్మన్ ఆక్రమించు కొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అన్యాయం జరిగితే పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధి ఇలా డ్రైనేజ్ నే ఆక్రమించిన తీరు పట్ల ప్రజలు నివ్వర పోతున్నారు.ఈ సమస్య కొద్ది రోజుల నుండి పేరుకుపోయి ఉంది. స్థానిక కాలనీ వాసులు పిర్యాదు చేసిన అధికారులు పూర్తి స్థాయిలో స్పందించడం లేదు. ఇప్పటికైన మున్సిపల్,జిల్లా స్థాయి అధికారులు ఈ సమస్యను పరిష్కరిస్తారో.. లేక సదరు ప్రజా ప్రతినిధి ఆక్రమణలను ప్రోత్సాహిస్తారోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు తొలగింపు

ప్రమాదాలు జరగకుండా రోడ్డు మరమ్మత్తులు

తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామం నుండి చంద్రధనకు వెళ్ళే మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ప్రమాదాలకు పొంచి ఉన్న ముళ్ల చెట్ల పోదలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ప్రజల మేరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి మరియు రాంపూర్ గ్రామ రెడ్డి సేవ సమితి అధ్యక్షుడు మిద్దెల హరిమోహన్ రెడ్డి సహకారంతో రెండు రోజల పాటు జేసిబితో చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజలకు రవాణా దారులకు ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా చేయాలనే ఉద్దేశంతో జేసీబి పెట్టి రోడ్డుకు ఇరువైపులా చెట్లును తొలగించడం జరిగిందని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాధు, కృష్ణారెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కావాలి జంగయ్య,మాధు రంగారెడ్డి,అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉప్పల చారి ట్రస్టు ద్వారా అలయ నిర్మాణానికీ చేయూత

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడుగుల మండలం నల్లవారిపల్లి అవురుపల్లి గ్రామలకు చెందీన స్వయంభు శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ ఆలయా నికి తన వంతు సహాయం అందించడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో, మాడు గుల మండలం నల్లవారిపల్లి బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు తెల్గమల్ల వంశీ, లాలయ్య గౌడ్, మారుపాకుల వెంకటనారాయణ,నారాయణ గౌడ్,శ్రీను బాలగోని శ్రీశైలం అలువాల సత్తయ్య,గౌని వెంకటయ్య,గజ్జ కృష్ణయ్య,ముకురాల అశోక్, ఆవుర్పల్లి నల్లవారిపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన దుబ్బ లక్ష్మమ్మ భర్త నాగయ్య నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం ఆర్థిక పరిస్థితుల వలన అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానిక టిఆర్ఎస్ నాయకుల ద్వారా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను సంప్రదించగా వెంటనే స్పందించే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఇంటి నిర్మాణానికి సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,సింగల్ విండో డైరెక్టర్ కట్టెల శేఖర్, రవి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ





ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మున్సిపాలిటీలోని 9వ వార్డు,10వ వార్డు,13వ వార్డు,14వ వార్డు,15వ వార్డు, 20వ వార్డు,21వ,22వ వార్డుల నందు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ చేస్తున్న సహకారాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పి ఎ సి ఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి,కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు, మాజీ కౌన్సిలర్లు కార్వంగ సైదులు గౌడ్, యద్మ భోజిరెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, శేఖర్ గౌడ్,రాకేష్, ఆనంద్, సాయి,సుల్తాన్ ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిజ నిద్ధారణను వెళ్తున్న వారిని అరెస్ట్ చేయడం అప్రజాస్వామీకం

పౌర హక్కుల సంఘం నాయకులను బేసరత్తుగా విడుదల చేయాలి

పౌరహక్కుల సంఘం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** నిజ నిద్దారణను వెళ్తున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులను పోలీసులు అడ్డుకొని అరెస్టులు చేయడం అప్రజాస్వామీకం అని పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి లు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ పరిధిలో పని చేయాల్సి ఉండగా ప్రజా ఆమోదం లేకుండ ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ప్రయత్నం చేయగా పెద్ద దన్వాడ ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద దన్వాడ ప్రజలపై అక్రమ కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిజనిద్దారణ కు వెళ్తున్న వారిని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడాన్ని పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . అదుపులోకి తీసుకున్న వారిని దేశరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు నిజనిద్దారణ కు అవకాశం కల్పించి ప్రజాస్వామ్య హక్కులను కాపాడే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని కోరారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలి

నమ్మకద్రోహులకు పార్టీలో స్థానం లేదు

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పెబ్బేరు,శ్రీరంగాపూర్ మండలాల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని,కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వివరించాలని శ్రేణులను ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాత్మక విధానాలను వివరించారు. గ్రామ,గ్రామ నాయకులను పలకరిస్తూ ప్రస్తుత పరిస్థితుల అడిగి తెలుసుకొని అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు.గ్రామాలనాయకులను కార్యకర్తలను ఎన్నికల కోసం కార్యోన్ముఖులను చేయాలని ఆదేశించారు.ఐకమత్యంగా ఉండి పార్టీ విజయానికి కృషిచేయాలని అన్నారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మండల అధ్యక్షులు వనం.రాము లు వెంకటస్వామి, కర్రెస్వామి,రంగాపురం.కృష్ణారెడ్డి,పెద్దింటి. వెంకటేష్,దిలీప్ రెడ్డి జగన్నాథం నాయుడు పృథ్వీనాథ్,ఎం.రాజశేఖర్,మాధవ్ రెడ్డి,సత్యారెడ్డి,ఎల్లారెడ్డి,యాపర్ల. ఆనంద్ వడ్డే. ఈశ్వర్,గోవిందు నాయుడు,వడ్డే.రమేష్, పరమేశ్ నాయి,చిట్యాల.రాము మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# లెనిన్ నగర్ లో కమ్యూనిటీ అవగాహన

## చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**: గోదావరిఖని 1 టౌన్ ఇంద్రసేన రెడ్డి** అగ్నిధారన్యూస్,( రామగుండం): ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లెనిన్ నగర్ లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ అవగాహనా కార్యక్రమం ఏర్పాటుచేసి గంజాయి మత్తు పదార్థాల అలవాట్లపై అవగాహన, దొంగతనాలు, చైన్స్ స్నాచింగ్ ల అప్రమత్తతపై, , వాహనాల ధ్రువీకరణ పత్రాలు, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... రాత్రి పూట ఇతర రాష్ట్రాల నుండి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చివరగా ఉన్న ఇండ్లలోని మహిళా పై ఉన్న ఆభరణాల దొంగతనాలకు పాల్పడుతున్నారు కావున జాగ్రత్తగా ఉండాలని తెలిపారు ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పగటి సమయంలో స్టూల్స్, చైర్స్, చాపలు, ఇతర వస్తువులు అమ్ముకుంటూ తాళం వేసిన ఇండ్లను గుర్తించి రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉంది కనుక అనుమానాస్పదంగా కనిపించిన ఆడవాళ్ళ, వ్యక్తుల వివరాలు అడగాలన్నారు. బయటకు వెళ్లే సమయంలో మహిళలు తమ నగలు కనిపించకుండా మెడలపై నుంచి చున్ని గాని, చీర కొంగు గాని కప్పుకోవాలనీ, కొంతమంది యువత గంజాయికి బానిసలుగా మారి నేరాలకు పాల్పడుతూ భవిష్యత్తును నాశనం చేసుకోవడం జరుగుతుందన్నారు. గంజాయి మత్తులో కుటుంబ సభ్యులపై దాడులకు పాల్పడడం, జల్సా లకు డబ్బుల కోసం దొంగతనాలకు పాల్పడడం, గొడవలకు, దాడులకు పాల్పడడం జరుగుతుందనీ, మీ ప్రాంతంలో ఎవరైనా గంజాయి అమ్మిన, సేవించిన, సరఫరా చేసిన, నిల్వ చేసిన, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఏదైనా సమాచారం ఉన్నట్లయితే డయాల్ 100, లేదా స్థానిక పోలీసుల గాని సమాచారం అందించాలని కోరారు. అందించిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయని తెలిపారు మీ మీ వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు, ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ ట్రాన్స్ డ్రైవింగ్ చేసి ప్రమాదాల గురై యువత కుటుంబాలకు తీరని నష్టం కలిగిస్తున్నారన్నారు. ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని లేని వాహనాలు సీడ్ చేయడం జరుగుతుందన్నారు. మైనర్ డ్రైవింగ్ చట్ట రీత్యా నేరం. మైనర్ కు వాహనాలు చేదైన ప్రమాదానికి గురైతే వాహన యజమానులపై కూడా చట్టపరమైన నేరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు ఇంట్లో ఉన్న (ఆడ, మగ) పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలి. పిల్లలు ఫోన్ లను విపరీతంగా ఉపయోగిస్తూ సోషల్ మీడియా పరిచయాలతో ప్రేమ పేరుతో జీవితం నాశనం చేసుకోవడం జరుగుతుంది. కావున తల్లితండ్రులు పిల్లల ప్రవర్తన, కదలికలు, స్నేహితుల పై దృష్టి సారించి గమనిస్తూ ఉండాలన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకుండా, ఏదైనా నేరం జరగకుండా ముందస్తుగా సమాచారం అందించిన, ప్రజల రక్షణకు తమ వంతు సహకారం అందించిన వారికి పోలీసులు ఎల్లప్పుడూ సహాయంగా అందుబాటులో ఉంటుంది అని సీఐ హామీ ఇచ్చారు.

## ఆత్మీయ సన్మానం



**అగ్నిధార న్యూస్ ,,(పెద్దపల్లి):** ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన టిడబ్ల్యూజే (ఐ జె యు)ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు పెద్దపల్లి జిల్లా వార్త స్టాఫ్ రిపోర్టర్ ఆరెల్లి మల్లేష్ ను సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, ఎస్సీ,ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, బందెల రాజశేఖర్ , బందెల శ్రీనివాస్ లు బుధవారం రోజున జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మల్లేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆరెల్లి మల్లేష్ ఎవరికి ఏ ఆపద వచ్చినా అన్నా అంటే నేనున్నానంటూ సహాయం చేసే మంచి మనసున్న వ్యక్తిని అని అన్నారు. ఇలాంటి వ్యక్తికి జిల్లా ఉపాధ్యక్షులుగా పదవి రావడం ఆనందంగా ఉందన్నారు. మల్లేష్ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, భార్యా పిల్లలతో ,సుఖసంతోషాలతో పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ఎల్లప్పుడూ ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎంపీపీ.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మాజీ ఎంపీపీ కోలేటి మారుతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మంథని అభివృద్ధిపై సీఎంకు మారుతి వివరించారు. నియోజకవర్గానికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబుకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా ముదిరాజ్ కులస్తులు నిర్వహించారు. ప్రతి వర్షాకాలం కు ముందు గ్రామంలో డప్పు చప్పుళ్ళ మధ్య బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పిస్తారు. పంటలు పుష్కలంగా పండాలని తమ కుటుంబాలను చల్లంగా చూడాలని వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని గొడ్డు గోదే చల్లంగా ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు కుల బాంధవులు జూలపల్లి గ్రామంలో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. తమ కుల దైవమైన పెద్దమ్మ తల్లికి అనంతరం బెల్లం తో తయారు చేసిన బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుల బాంధవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పాస్ పుస్తకం ఉన్న రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలి



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్** :పాస్ పుస్తకం ఉన్న రైతులందరికీ రైతు భరోసా అందించాలని మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో గాదిర్యాల్ రైతులు బుధవారం మహమ్మదాబాద్ తహసిల్దార్ కు, మండల కేంద్రము వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశారు. రైతు భరోసా నిధులు గ్రామంలో అర్హులైన రైతులకు కూడా అందడం లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన ఓ కార్యకర్త కొన్ని సర్వే నెంబర్లలో తమ పార్టీకి వ్యతిరేకులుగా ఉన్న వారికి రైతు భరోసా నిధులు రాకుండా, అధికారులు గ్రామానికి ఎంక్వయిరీ కి వచ్చినప్పుడు ఫీల్డ్ వెరిఫికేషన్ వెళ్లకుండా ఓ ఇంట్లో కూర్చొని వారికిఅనుకూలంగా ఉన్నవారికి అందరికీ రైతు భరోసా వచ్చేలా అధికారులకు చెప్పి అనుకూలంగా లేని వారికి తీపిచ్చారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాకు ఫోన్ చేసి నేను చెప్పినట్లు వింటే రైతు భరోసా పైసలు ఎట్లా రావో చూస్తానంటూ ఓ కార్యకర్త చెప్తున్నాడని వాపోయారు.గత సీజన్లో కూడా చాలామందికి అర్హులకు రైతు భరోసా నిధులు జమకాకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. అధికారులు పరిశీలించి అర్హులైన రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ రైతులు కోట్ల రాములు, చౌదరి నారాయణ,పుట్టి శంకరయ్య, శీలం హనుమయ్య, బతికే బాలయ్య, పొగాకు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులతో నిరుద్యోగులతో చెలగాటం ఆడొద్దు

**ఉద్యమకారులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నెరవేర్చాలి**
**జస్టిస్ చంద్రకుమార్**
**ప్రజాస్వామ్య తెలంగాణ కోసం మరో ఉద్యమం చేయాలి**
**పాశం యాదగిరి**



**అగ్నిధారన్యూస్ హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి ఎన్నో త్యాగాలు చేసిన తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఉద్యమకారులు, నిరుద్యోగులతో చెలగాటం నిప్పుతో చెలగాటం ఆడినట్లు అవుతుందని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సాధించుకున్న తెలంగాణలో ఉద్యమకారులు ఎన్నో కష్టాలు పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో పొందుపరచిన అంశాలైన ఉద్యమకారులను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం, విద్యార్థులు, ఉద్యమకారులపై కేసులను ఎత్తివేయాలని, అమరుల కుటుంబాలకు ఉద్యోగంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వడం కోసం వెంటనే ప్రకియ ప్రారంభించాలని అన్నారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం చట్టబద్ధమైన కమిటీని నియమించి మార్గదర్శకాలను ప్రకించాలని, భౌతికంగా నష్టపోయిన వారికి, ఉద్యోగ అర్హత వయసు కోల్పోయిన వారికి ఉపాధి కల్పించాలని, ఉద్యమకారులకు 25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించి ఆరోగ్య భద్రత కల్పించాలని, ఉద్యమకారులకు బస్సుల్లో, రైళ్లలో ఉచిత ప్రయాణం కల్పించాలని, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం, ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రపంచంలో ఎక్కడైనా స్వేచ్ఛ, స్వాతంత్రం, వెలుగు లభించిందంటే ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాల వల్లనేనని అలాంటి ఉద్యకారులను ఆదుకోవడంలో ప్రభుత్వం అలసత్వం వీడాలని అన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షలు సాధించుకోవడానికి మరో ఉద్యమానికి తెలంగాణ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాది పాశం యాదగిరి, అరుణోదయ విమలక్క, సాంస్కృతిక సమాఖ్య చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే ప్రజల జీవితాలు బాగుపడుతాయని నక్సలైట్లు ప్రాణ త్యాగాలు చేశారని, ఎన్నో ఉద్యమాలు జరిగాయని, తెలంగాణలో నేటికి భూ పంపిణీ జరగలేదని, ఫార్మా కంపెనీల, కాలుష్యం ఆగలేదని, ఓపెన్ కాస్ట్ ల విధ్వంసం ఆగలేదని, ఆధిపత్య వర్గాల దోపిడీ ఆగలేదని అన్నారు. గద్దర్, మారోజు వీరన్న లాంటి త్యాగధనులు కలలు కన్నా తెలంగాణ కోసం ఉద్యమకారులు మరో ప్రజాస్వామిక ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారులు ఉద్యమాలతో పాటు రాజకీయ యుద్ధానికి సిద్ధం కావాలని, రాజకీయ అధికారం ద్వారానే ప్రజలకు నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్రాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయవాది సామాజిక తెలంగాణ ఫ్రంట్ అధ్యక్షులు వెన్నపూజ పరుషరాజు స్వాగత వచనాలు పలుకగా వివిధ సంఘాల నాయకులు బత్తుల సిద్ధేశ్వర్లు, పసునూరి రవీందర్, మన్నారం నాగరాజు, పటేల్ వనజ, ఏటిగడ్డ అరుణ, అంబు రాథోడ్, బుల్లెట్ వెంకన్న, రఫీ, డాక్టర్ చీమ శ్రీనివాస్, గోధుముల కుమారస్వామి, చాపర్తి కుమార్ గాడ్గే, సోహర బేగం, కోలా జనార్దన్ గౌడ్, రామగిరి ప్రకాష్, సింగారపు అరుణ, కొంగర నరహరి, పోత సునీత, మందల వరలక్ష్మి, దురిశెట్టి వెంకటలక్ష్మి, తాటికొండ సద్గుణ, సాదం రాజన్న, సుజ్జి, సాయిరాం, కేడెల ప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పోలీస్ స్టేషన్, సర్కిల్ లో ఆకస్మిక తనిఖీ...

**ప్రో-యాక్టివ్ పోలీసింగ్ ను పటిష్టంగా అమలు చేయాలి**
**: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛ లను అందజేసి స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరచుగా నేరాలకు పాల్పడే వారి నేరచరిత్ర ఆధారంగా రౌడీషీట్, సస్పెక్ట్ షీట్లతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని సూచించారు. రాత్రి వేళల్లో వాహనతనిఖీ లు ముమ్మరం చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హాట్ స్పాట్లను గుర్తించి ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారుల తో కలసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సీపీ గారు సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నిజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అలాగే పెద్దపల్లి సీఐ ఆఫీస్ తనిఖీ లో భాగంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నేరా పరిశోధన దర్యాప్తు లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, నేరాలు నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.చివరగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్.ఐ లక్ష్మణ్ రావు తో పాటు, సిసి హరీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ నిబంధనలు పాటించాలి



...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, జూన్-18:-**ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రోటోకాల్ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు ఏ పార్టీతో ఉన్నారు అనే అంశంతో సంబంధం లేకుండా నిబంధనల ప్రకారం ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి తప్పనిసరిగా వారిని ఆహ్వానించాలని అన్నారు. జిల్లాలో ప్రతి శాఖ పరిధిలో చేసిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు గత సంవత్సర కాలంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులను ఆహ్వానించిన ఆధారాలను (ఫోన్ రికార్డింగ్, స్క్రీన్ షాట్ , వాట్సప్ మెసేజ్ స్క్రీన్ షాట్, ఆహ్వాన పత్రిక ...) మొదలైనవి జూన్ 21 మధ్యాహ్నం 3 గంటల వరకు కలెక్టరేట్ హెచ్ విభాగానికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అమలు చేసే ప్రోటోకాల్ రూపొందించే అంశంలో తప్పనిసరిగా అదనపు కలెక్టర్ సంతకం ఉండాలని అన్నారు. పెండింగ్ కోర్టు కేసులు, సమాచార హక్కు చట్టం దరఖాస్తుల వివరాలను కూడా అందించాలని కలెక్టర్ అన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్స్ పెండింగ్ పెట్టవద్దని ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు. కలెక్టరేట్ విధులకు సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పనితీరు మారాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, జూన్-18:-**స్వశక్తి మహిళా సంఘాల పని తీరు ఆధారంగా గ్రేడింగ్ పకడ్బందిగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెర్ప్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, స్వశక్తి మహిళా సంఘాలకు నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు బ్యాంక్ లింకేజ్ రుణాలను డిసెంబర్ నాటికి పంపిణీ చేయాలని అన్నారు. పెద్దపల్లి ఎన్.పి.ఏ లను సున్నా చేసేందుకు కృషి చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు పక్కా నిబంధనల ప్రకారం గ్రేడింగ్ విధానం అమలు చేయాలని అన్నారు. గ్రేడింగ్ ను ర్యాండంగా క్రాస్ చెక్ చేయాలని, నిబంధనలో ప్రకారం గ్రేడింగ్ అందుతుందో లేదో పరిశీలించాలని అన్నారు. మహిళా సంఘాల సమావేశం, మినెట్స్ కాపీలను రేపటి వరకు పంపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సెర్ప్ లో సిసిలపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే సమావేశం నిర్వహించి పని తీరు సరి చేసుకునేలా చూడాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. స్త్రీ నిధి రుణాల రికవరీ పై దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టు పెండింగ్ పనులు జూన్ 20 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలకు కుట్టు కూలీ చెల్లింపులు ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని ప్రతి మహిళకు చేరేలా చూడాలని అన్నారు. ఏక రూప దుస్తులలో నెల రోజుల వరకు ఎటువంటి సమస్య వచ్చినా మళ్ళీ మహిళా సంఘాలతోనే కుట్టిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీతి వ్యాఖ్యలు వల్లిస్తున్న కేటీఆర్..
## తిట్టుకుంటున్న ముసలివాళ్ళు

**ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమ్నార్**

**హైదరాబాద్ :** నీతి వ్యాఖ్యలు వల్లిస్తున్న కేటీఆర్ ను చూసి భార్య భర్తల ఫోన్లు ఎలా వింటాడని కేటీఆర్ ను 65 ఏండ్ల ముసలివాళ్ళు తిడుతున్నారని ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ విమర్శించారు. బుదవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పరువు బజారున పడేసినందుకు కల్వకుంట్ల కుటుంబానికి నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేవ్సారు.కేటీఆర్ నోరు తెరిస్తే అబద్దమే మాట్లాడుతాడని,బీఆర్ఎస్ పార్టీ అనేది గతంరేవంత్ రెడ్డి అరగంట బీఆర్ఎస్ గురించి ఆలోచిస్తే ఆ పార్టీలో నలుగురు తప్పా ఎవరూ ఉండరన్నారు.కేటీఆర్ కి ఇంగ్లీష్ ఫుల్... సబ్జెక్టు నిల్ కల్వకుంట్ల కుటుంబం రేవంత్ పేరును కోటి సార్లు పలికి ఉంటారు కల్వకుంట్ల కుటుంబం కల్వ కుట్రల కుటుంబం కేటీఆర్ చీప్గా చిల్లరగా మాట్లాడుతాని ఎద్దేవా చేసారు.

## కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్
## సీఎంఆర్ చెక్కులు పంపిణీ



**కోరుట్ల :** పట్టణంలోని కల్లూర్ రోడ్డు లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పట్టణ, మండలానికి సంబంధించిన 1 కోటి 7 లక్షల 12 వేల 412 రూపాయల విలువ గల 107 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కలను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.. అలాగే పట్టణ, మండలానికి చెందిన 10 లక్షల 54 వేల రూపాయల విలువగల 37 ముఖ్యమంత్రి సహా నిధి చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు..అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటి దురద అరాచకాల వల్ల రాష్ట్రంలో ఆదాయం తగ్గిందన్నారు.. 2014 ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు నెలకు 4వేల కోట్ల ఉన్న ఆదాయాన్ని భారత రాష్ట్ర సమితి పార్టీ అట్టి ఆదాయాన్ని 18 వేల కోట్లకు వచ్చిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఆదాయం తగ్గిందని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలన్నీ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టినవేమన్నారు.. కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకపోవడం చాలా బాధాకం మన్నారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు, నాయకులు ఫహీం,హఫీజ్, భాస్కర్ రెడ్డి, ఖయ్యుం, అంజయ్య, సందయ్య, నాయకులు, కార్యకర్తలు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు


## భూ సమస్యల పై వచ్చిన
## ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

**జగిత్యాల :** రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.శుక్రవారం మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.ఆంతకుముందు మేడిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సంధర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడారు పాఠ్యాంశం బోధన (ఐఎఫ్పీ) ఇంటర్ యాక్ట్ ప్లాంట్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు బోధించేటప్పుడు తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని జిల్లా కలెక్టర్ విద్యా బోధన ను గమనించారు .పాఠశాల విషయాల గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు.వంటగది సామాగ్రి పప్పు దినుసులు వంట నూనె సంబంధించినవి నాణ్యత పరిమాణాలతో ఉండాలని, పిల్లలకు మంచి భోజనం అందించాలి సూచించారు.. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నీరు నిలువ ఉండకుండా చూడాలని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# కన్నప్పతో ఎంట్రీ... జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకం!





మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న చిత్రం కన్నప్ప. ఈ సినిమాకు ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న కన్నప్ప జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. ఆడియన్స్‌లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. రిలీజ్ తేదీ దగ్గర పడడంతో మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. తాజాగా మంచు విష్ణు తన కుమారుడి వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. తన కుమారుడు అవ్రామ్ కన్నప్ప మూవీతో అరంగేట్రం చేయడం సంతోషంగా ఉందంటూ మంచు విష్ణు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. తను సెట్‌లోకి రావడం, మాటలు చెప్పడం, ఈ డ్రీమ్ ప్రాజెక్ట్‌లో నటించడం నా జీవితంలో అత్యంత భావోద్వేగ క్షణాల్లో ఒకటని తెలిపారు. ఒక తండ్రిగా నేను ఒకప్పుడు కలలు కన్న అదే ఆకాశం కింద మన బిడ్డ ప్రకాశించడం చూస్తే అంతకు మించింది ఏదీ ఉండదు..ఇది కేవలం అరంగేట్రం కాదు. ఇది జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకమని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. మీరు ఎల్లప్పుడూ నాకు ఇచ్చిన అదే ప్రేమ, ఆశీర్వాదాలతో మీరందరూ నా కుమారుడిపై కూడా చూపిస్తారని నేను ఆశిస్తున్నా.. అవ్రమ్ ప్రయాణం ప్రారంభం.. అది కన్నప్పతో మొదలు కావడం చాలా సంతోషంగా ఉందంటూ మంచు విష్ణు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా.. కన్నప్పలో రెబల్ స్టార్ ప్రభాస్ కూడా నటించారు. ట్వంటీ ఫోర్ ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మించారు. ఈ సినిమాలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి అగ్రతారలు నటించారు. వీరితో పాటు అర్పిత్ రాంకా, బ్రహ్మానందం, సప్తగిరి, ముఖేష్ రిషి, మధుబాల, ఐశ్వర్య భాస్కరన్, బ్రహ్మాజీ, దేవరాజ్, రఘు బాబు, శివ బాలాజీ కీలక పాత్రల్లో మెప్పించారు. కాగా.. ఈ సినిమాను ఇటీవలే సూపర్ స్టార్ రజినీకాంత్ వీక్షించారు. అద్భుతంగా ఉందంటూ కొనియాడారు.




# ‘హరిహర వీరమల్లు’కి పోటిగా వస్తున్న విజయ్ ‘కింగ్‌డమ్’.!

రౌడీ హీరో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం కింగ్‌డమ్. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. గత నెల మే 30న విడుదల కావాల్సి ఉన్న ఈ చిత్రం పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు వస్తుదంటూ పోస్ట్ పోన్ చేసుకున్నారు మేకర్స్ కానీ.. ఈ తేదీకి వీరమల్లు కూడా రాకపోవడంతో తేదీ వృధాగా పోయింది. ఆ తర్వాత ఇండియా పాకిస్థాన్ మధ్య పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో ఈ సినిమాను జూలై 04న తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. అయితే ఈ తేదీ కూడా క్యాన్సిల్ అవ్వడంతో తాజాగా మరో డేట్ ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఈ సినిమాను జూలై 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే కింగ్‌డమ్ వచ్చే కంటే ఒకరోజే ముందే వీరమల్లు రాబోతుంది. హరిహర వీరమల్లుని జూలై 24న విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే రెండు సినిమాలకు గట్టి పోటి ఉండబోతుందని సమాచారం. కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్‌ను హైదరాబాద్, విశాఖపట్నం, కేరళ, శ్రీలంకలో చిత్రీకరించినట్లు సమాచారం.

# కీరవాణి నుంచి భీమ్స్ చేతికి విశ్వంభర?




తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో విశ్వంభర ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌కి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాకు సంబంధించి షూటింగ్ పరంగా ప్రస్తుతం స్పెషల్ సాంగ్ ఒక్కటే బ్యాలన్స్ ఉందని సమాచారం. అయితే ఈ సాంగ్ ఇంకా ఒకే కాలేదని.. కీరవాణి సంగీతం అందించిన సాంగ్ చిరుకి నచ్చలేదని.. అందుకే.. కొత్త సంగీత దర్శకుడు భీమ్స్‌తో చిత్రయూనిట్ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి చిత్రబృందం అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.



# వెండిమబ్బులలో అందాల జాబిలమ్మ

తెలుగు సినీరంగంలో హిట్స్ అందుకున్నప్పటికీ అవకాశాలు అందుకోని హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్. ఈ అమ్మడు నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యాయి. కానీ ఇప్పటికీ ఈ బ్యూటీకి సరైన ఆఫర్స్ రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది. తెలుగులో తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది ప్రగ్యా జైస్వాల్. అందం, అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసిన ప్రగ్యా.. ఇప్పటివరకు సరైన బ్రేక్ అందుకోలేదు. అంతేకాదు.. స్టార్ హీరోల సరసన నటించినప్పటికీ ఈ బ్యూటీకి అంతగా క్రేజ్ రాలేదు. తెలుగులో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోలతోపాటు పలువురు స్టార్స్ సరసన నటించిన ప్రగ్యా.. ఇప్పుడు ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది. తాజాగా ఆమె ఉత్తమ నటిగా గద్దర్ అవార్డ్ అందుకుంది. వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన కంచె సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. కంచె సినిమాలో తన నటనకుగానూ ఉత్తమ నటిగా గద్దర్ అవార్డ్ అందుకుంది. అలాగే బాలకృష్ణ నటించిన అఖండ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో తన నటనకు ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా తర్వాత వరుసగా అవకాశాలు వస్తాయి అనుకున్నారు. కానీ ఆ అదృష్టం ఆమెకు కలిసిరాలేదు. ఈ సినిమా తర్వాత ప్రగ్యాకు అంతగా ఆఫర్స్ అంతగా రాలేదు. ప్రస్తుతం బాలయ్య నటిస్తోన్న అఖండ సీక్వెల్ అఖండ 2లో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఆమె సిల్వర్ చీరలో అందమైన జాబిలమ్మగా మెరిసిపోతుంది. వెండిమబ్బులలో మెరిసిన వెన్నెలమ్మగా కనిపిస్తుంది. ప్రగ్యా జైస్వాల్.. మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్లో చదివింది. సింబయాసిస్ యూనివర్సిటీలో చదువుతున్న రోజుల్లోనే అందాల పోటీలలో పాల్గొంది. మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ప్రగ్యా జైస్వాల్ ఫెమినా మిస్ ఇండ్షియ 2008లో పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్ టైటిల్ గెలుచుకుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com